# తప్పిపోయిన గొర్రెపిల్ల



గుండె చెదరిన వారికొరకు దేవుని హృదయము

లూకా 15:3-7 పై అధ్యయనం

ఎఫ్. వెనె మాక్ లియాడ్

# తప్పిపోయిన గొర్రెపిల్ల
## THE LOST SHEEP

***లూకా 15:3-7 లో యేసు క్రీస్తు వారు బోధించిన ఉపమానము పై అధ్యయనం***


రచన

**ఎఫ్. వెనె మాక్ లియోడ్,** కెనడ

Written by

***F. Wayne Mac Leod,*** Canada

అనువాదం

**బ్రదర్.శ్రీను చీకట్ల,** ఇండియా

B.Min., M.A.Litt, M.Ed.,

Translated by

***Bro.Srinu Chikatla,*** India

B.Min., M.A.Litt, M.Ed.,



*Free copies can be had from*

***Global Prayer Army Ministries***

Mobile : +91-9440321077

https://globalprayerarmy.org

# తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల

రచన:
**ఎఫ్. వెనె మాక్ లియోడ్,** కెనడ

అనువాదం:
**బ్రదర్.శ్రీను చీకట్ల,** ఇండియా

**మొదటి ముద్రణ :** ఏప్రిల్ 2022

**ఈ పుస్తకము అమ్మకమునకు కాదు.**
**(This book is not for sale)**

**Copyright © F. Wayne Mac Leod**

టైపు & డిజైనింగ్
**జెసిఎస్ టెక్నాలజీస్,** ఇండియా.

***Contact for free book***
**ఉచిత పుస్తకము కొరకు సంప్రదించండి**

***Bro.Srinu Chikatla***
B.Min., M.A.Litt., M.Ed.,

***+91-9440321077***

GLOBAL Prayer Army MINISTRIES

# విషయ సూచిక

ముందుమాట 5

1. కాపరి యొక్క బాధ్యత 9

2. తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల 19

3. తొంబది తొమ్మిదింటిని విడిచిపెట్టి 37

4. తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదక వెళ్ళుట 47

5. అది ఆయనకు దొరికినప్పుడు 59

6. నాతో కూడ సంతోషించుడి 73

7. పరలోకమందు సంతోషించుము 85

# ముందుమాట

లూకా సువార్త 15:3-7 మీద అధ్యయనం చేద్దాం. సేవకులు ఈ వాఖ్య భాగాన్ని నశించు ఆత్మలను ఉద్దేశించి సువార్తలో ప్రకటిస్తుండగా, ఇది విశ్వాసులకు ఎలా వర్తిస్తుంది అని చూపించడమే నా ఉద్దేశ్యము.

ఈ ఉపమానము తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల యొక్క ఉపమానముగా ప్రాఘూర్యం పొందింది. వేదాంత పదమైనటువంటి "తప్పిపోయిన" అనే ఈ పధాన్ని నేడు చాలా విరివిగా ఉపయోగిస్తున్నారు. ఒక వేదాంతపరమైన పదముగా, ఈ పదము యేసు క్రీస్తు ప్రభువారి రక్షణను ఇప్పటికి పొందుకోనటు వంటి విశ్వాశికి వర్తిస్తుంది. ఒక వ్యక్తి నేటికి క్రీస్తును అంగీకరించకపోతే, వాడు తప్పిపోయిన వాడు అని చెబుతాము. నేను "తప్పిపోయిన" అనే పధాన్ని, నేను ఈ సందర్భం కొరకు ఉపయోగించాను.

సమర్పణ లేని, ప్రేమ లేని విశ్వాసులను చాలామందినే నేను కలిసాను. వారిలో కొంత

మంది జీవితం క్రూరంగా జీవించటం వలన, దానికి ఫలితంగా వారి విశ్వాసం దెబ్బతింది. ఇంకొందరయితే, సంఘము వారికి వ్యతిరేకమవుట వలన, వారు వేరే సహవాసము కొరకు తిరుగు చున్నారు. మరికొందరయితే, శోధనలో పడిపోవటం వలన, క్రీస్తుపట్ల వారికున్న సమర్పణ క్షీణించిపోయింది. ఈ విశ్వాసులందరు వారి వారి మార్గములు తప్పిపోయారు. వారికొరకు ఏర్పర చబడిన దేవుని మార్గమునుండి వారు తొలగి పోయారు. ఇటువంటివారే తప్పిపోయిన గొఱ్ఱెపిల్లలు.

మంచి గొఱ్ఱెల కాపరికి, ఈ లోకములో తన గొఱ్ఱె పిల్లలకు బాధకు లోనవుతున్నాయని తెలుస్తుంది. తన గొఱ్ఱె పిల్లల చుట్టూ శత్రువులు పొంచి ఉ న్నారు. వాటి విశ్వాసము తీవ్రముగా పరీక్షించ బడుతుంది. యేసు క్రీస్తు వారి గొఱ్ఱె పిల్లలయితే, చెల్లా చెదురయిపోయాయి. మరి కొన్నయితే గాయపడి, జీవితమనే పయనంలో దారి తప్పి పోయాయి.

దారి తప్పిపోయిన గొఱ్ఱెలను తిరిగి సంపాదించు టకు మరియు దేవుడు వాటికి అనుగ్రహించ టానికి తన ప్రేమను, సహవాసమను గూర్చి

బోధించే ఉపమానము ఇది. విశ్వాసము నందు బాధింప బడిన మన సహోదరి, సహోదరల కొరకు ముఖ్యముగా  మనము తీసుకోవలసిన సవాలు. ఇది ఆరోజుల్లో క్రీస్తు ప్రభువారు పరసయ్యుల, మత పెద్దల చేతిలో బధింపబడి, బాధింపబడుచున్న వారికొరకు బోధించిన ఉపమానము. ఈ గొఱ్ఱె పిల్లలకు (దేవుని బిడ్డలు) బోధించేవాడు లేడు. వాటిని సంరక్షించే వారే లేరు. వారికి ఆత్మీయమైన కాపరి లేనందు వలన, వారు ఈ లోకములో పడిపోయారు.

దేవుని గొఱ్ఱె పిల్లలను కాచే ఆత్మీయ కాపరి యొక్క అనేక గుణగణాలను వివరించేదే ఈ ఉపమానము. దారి తప్పిన తన ప్రియమైన వారికొరకు క్రీస్తు ప్రభువు కున్న హృదయాభిలాషను ఈ ఉపమానము వెల్లడిస్తుంది. క్రీస్తునందు ఆనందమును, సహవాసమును పొందుకోని వారు, దేవుని హృదయాన్ని గ్రహించుటను గూర్చిన బోధన వినాలనుకునే వారందరికి దేవుని పిలుపు. తప్పిపోయిన గొఱ్ఱె పిల్లలను తిరిగి సంపాదించు కొనే పరిచర్య అంత శులభము కాదు. కాని ఇది దేవుని హృదయాభిలాష. తప్పిపోయి తిరుగుచున్న గొఱ్ఱె పిల్లల పట్ల

ఆశక్తిని వహించే వారిపై దేవుని గొప్ప ఆశీర్వాదం ఉంటుందని నేను నమ్ముచున్నాను.

ఇది అంత సులభమైన పని కాదు. నేను ఈ పరిచర్యను అంత్యంత సమర్ధులైన గొర్రెల కాపరులకు వదిలివేస్తున్నాను. నేటి సంఘము కొరకు దేవుని హృదయాభిలాషను అతి సులభంగా వెల్లడించాలన్నదే నా ఉద్దేశ్యము. ఈ క్లుప్తమైన అధ్యయనం ద్వారా దేవుని హృదయాన్ని ఒక నూతన విధానంలో వెల్లడించాలన్నదే నా ప్రార్ధన. తప్పిపోయి తిరుగుచున్న దేవుని గొఱ్ఱె పిల్లలు తిరిగి దేవుని మందలో చేరి, ఆయన అనుగ్రహించు సంతోషములో పాలుపొందుకోవటానికి దేవుడు దీవించాలన్నది నా ప్రేమ పూర్వకమైన కోరిక.

# 1

## కాపరి యొక్క బాధ్యత

అందుకాయన వారితో ఈ ఉపమానము చెప్పెను: “*మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగి యుండగా....*” లూకా 15:3-4

లూకా 15:3-4 వాక్య భాగము కాపరి తన గొఱ్ఱెల కొరకు చేసిన పని కొరకు మాత్రమే కాదు. యేసు క్రీస్తు ఈ సందర్భంలో ఆనాటి మత నాయకుల కొరకు మాట్లాడు చున్నాడు. పాపులతోను, సుంకము వసూలు చేసేవారితోను కూర్చొని భోజనము చేయుట వలన, ఈ నాయకులు ఆయన మీద నేరమును ఆరోపించారు. అయితే ఆయనను తప్పుపట్టే అధికారికి వారికి లేదు. అప్పుడు, యేసుక్రీస్తు వారికి ఈ ఉపమానము బోధించాడు.

సాధరణంగా, అన్యులకు సువార్తను అంధించ టానికి క్రైస్తవులకుఅనువుగా ఉంటుంది. ఈ ఉపమానము అతి ప్రాముఖ్యమైనదని చెప్పుటకు సందేహమే లేదు. అయినప్పటికిని, దీనిలో

మరిన్ని విషయాలను నేను బోధించాలను కుంటున్నాను.

గమనించండి, యేసుక్రీస్తు వారు మాట్లాడిన ఆ గొఱ్ఱెపిల్ల కాపరి పరిరక్షణలోనే ఉంది. యేసు క్రీస్తు తాను జీవించిన రోజుల్లో ఉన్న మత నాయకులకు చెప్పుచున్నాడు, "మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగి యుండగా" (4వ వచనము) ఆయన మాట్లాడిన ఈ గొఱ్ఱెపిల్ల ఆత్మీయ నాయకుని యొద్దనున్న మందలో ఒక భాగమై యున్నది.

రెండవది, మత్తయి సువార్తలో 25:31-33 నందు, ప్రభువైన యేసుక్రీస్తు చేప్పిన విషయాన్ని పరిగణలోనికి తీసుకోండి.

*"తన మహిమతో మనుష్య కుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలను వచ్చుప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండును అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగు చేయబడుదురు; గొల్లవాడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరుపరచు నట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైన మేకలను నిలువబెట్టును."*

ఈ వాక్యభాగములో గొఱ్ఱెలకు, మేకలకు మధ్య ఉన్న వ్యతాసాన్ని గమనించండి. గొఱ్ఱెలు అనేవి గొఱ్ఱెల కాపరి అయిన మన ప్రభువైన యేసుక్రీస్తు వారి సొత్తు. మేకలు అనేటివి దేవునిని తిరస్కరించిన అన్యులు. ఈ ఉపమానములో యేసుక్రీస్తు వారు మాట్లాడిన గొఱ్ఱెలు అనగా అన్యులు గురించి కాదు. కాపరి పరిరక్షణలో ఉన్న గొఱ్ఱెపిల్లల కొరకు మాట్లాడాడు. వారు కాపరి పరరక్షణలో ఉన్నప్పటికి వారి సత్యమును వదలిపెట్టి మార్గము తప్పారు. వాస్తవానికి, ఆరోజుల్లో ఆనాటి మతపెద్దల సంరక్షణలో ఉన్న, వారి జీవనా శైలిని బట్టి దేవునిని వ్యతిరేకించి ఆయనకు దూరముగా ఉన్న అన్య మతస్థులతోను, సుంకర్లతోను యేసుక్రీస్తు సహవాసము చేసిన వారిలో చాలామట్టుకు యూదులే.

యేసుక్రీస్తు ఈ ఉపమానమును ఈ మాటతో మొదలు పెట్టాడు.: "మీలో ఏ మనుష్యనికైనను నూరు *గొఱ్ఱెలు కలిగియుండా*" వారు తమ కటడలతో బందించిన అనుచరుల సమూహాము యొక్క సంరక్షణను దేవునికి అప్పగించాలని ఆయన ఆనాటి మత పెద్దలకు సూచించారు.

ఈ నూరు గొఱ్ఱెపిల్లలు వారి బాధ్యత. గొఱ్ఱెల కాపరికి గొఱ్ఱెపిల్లల పట్ల ఈ విధమైన బాధ్యత ఉంటుంది. ఈ భాధ్యతను వారు అంత సులువుగా తీసుకోకూడదు. తన ప్రజల కోసం మన ప్రభువైన దేవుడు యెహెజ్కేలు 34:2-6 లో చెప్పిన విషయాన్ని చూడండి:

*"నరపుత్రుడా, ఇశ్రాయేలీయుల కాపరులను గూర్చి ఈ మాట ప్రవచింపుము, ఆ కాపరులతో ఇట్లనుము ప్రభువగు యెహోవా సెలవిచ్చిన దేమనగా తమ కడుపు నింపుకొను ఇశ్రాయేలీయుల కాపరులకు శ్రమ: కాపరులు గొఱ్ఱెలను మేపవలెను గదా. మీరు క్రొవ్విన గొఱ్ఱెలను వధించి తిని బొచ్చును కప్పుకొందురు గాని గొఱ్ఱెలను మేపరు. బలహీనమైనవాటిని మీరు బలపరచరు, రోగముగలవాటిని స్వస్థపరచరు, గాయపడిన వాటికి కట్టుకట్టరు. తోలివేసిన వాటిని మరల తోలుకొనిరారు, తప్పిపోయిన వాటిని వెదకరు, అది మాత్రమేగాక మీరు కఠినమనుస్కులై బలాత్కారముతో వాటిని ఏలుదురు. కాబట్టి కాపరులు లేకయే అవి చెదరిపోయెను, చెదరిపోయి సకల అడవి మృగములకు ఆహారమాయెను. నా గొఱ్ఱెలు*

పర్వతము లన్నిటిమీదను ఎత్తయిన ప్రతి కొండమీదను తిరుగులాడు చున్నవి, నా గొఱ్ఱెలు భూమియందంతట చెదరిపోయినను వాటినిగూర్చి విచారించువాడొకడును లేడు, వెదకువా డొకడును లేడు."

దేవుని గొఱ్ఱెపిల్లలను వారి స్వప్రయోజనమునకు వాడుకొనినందుకు, యెహెజ్కేలు కాలములో జీవించిన మతపెద్దలను దేవుడు తప్పుపట్టాడు. ఈ గొఱ్ఱెల కాపరులు గొఱ్ఱెపిల్లలను సరిగా పట్టించుకోలేదు. వాటికి రక్షణ దొరకనందు వలన నిరాష నిస్పృహలకు లోనై చెల్లా చెదురయి పోయాయి. ఈ గొఱ్ఱెపిల్లలు మందనుండి విడిపోయి చెల్లా చెదురయినుట్లును, వాటిని ఎవరు వెదకపోవటం, యెహెజ్కేలు 34:6లో గమనించ గలం.

కాపరులుగా బాధ్యతను చేపట్టుటకు దేవుడు మనలను పిలవడమనగా, ఆయన మనలను అతి ప్రాముఖ్యమైన పరిచర్యకు ఏర్పర్చుడమే. ఇది అంత సులువైన పరిచర్య కాదు. దేవుని గొఱ్ఱెపిల్లలను సంరక్షించడమనగా, అది ఒక ఉన్నతమైన పిలుపు. దేవుడు మనకు సంరక్షించుటకు అప్పగించిన గొఱ్ఱెపిల్లల బాధ్యత

విష్యములో దేవునికి మనము లెక్క అప్పగించాలి. వాస్తవానికి, దేవుని గొఱ్ఱెపిల్లలు సత్యమునకు దూరమై చెదరిపోవటానికి కారణమైన వారికొరకు మార్కు 9:42లో యేసుక్రీస్తు వారు చెప్పిన మాటలు చూడండి.

*“నాయందు విశ్వాసముంచు ఈ చిన్నవారిలో నొకని అభ్యంతరపరచువాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటిరాయి కట్టబడి సముద్రములో పడవేయబడుట వానికి మేలు.”*

తర గొఱ్ఱెపిల్లలను ప్రమాదమునుండి కాపాడి, హెచ్చరించాలని దేవుడు తన గొఱ్ఱెల కాపరులను కోరుచున్నాడు. వారి సంరక్షణలో ఉన్న గొఱ్ఱె పిల్లలను హెచ్చరించకుండా, ప్రమాధము నుండి వాటిని రక్షించకుండా వదిలేస్తే వాటి రక్తము వారి చేతులకే అంటుకుంటుందని యెహెజ్కేలు తేటతెల్ల చేసాడు. కాపరి తమ గొఱ్ఱెపిల్లలకు సంభవించ బోయే ఆపదల విష్యములో తానే బాధ్యుడు అని మనము యెహెజ్కేలు 3:18లో చూడగలము.

*“అవశ్యముగా నీవు మరణమవుదువని నేను దుర్మార్గుని గూర్చి ఆజ్ఞ ఇయ్యగా నీవు అతనిని హెచ్చరిక చేయకయు, అతడు జీవించునట్లు తన*

దుర్మార్గతను విడిచిపెట్ట వలెనని వానిని హెచ్చరిక చేయకయునుండిన యెడల ఆ దుర్మార్గుడు తాను చేసిన దోషమును బట్టి మరణమవును గాని అతని రక్తమునకు నిన్ను ఉత్తరవాదిగా ఎంచుదును."

యేసుక్రీస్తువారి కాలములో ఉన్న మత పెద్దలు వారి బాధ్యతను సరిగా నెరవేర్చలేదు. దేవుని ప్రజలు పాపములో పడిపోయి చెదరిపోయారు. మత పెద్దలు, వారికి అప్పగించబడిన దేవుని ప్రజలను పట్టించుకోకుండా, వారి వారి స్వప్రయోజనమును చూసుకొనేవారు. వాస్తవానికి, పాపులతోను, సుంకరులతోను సహవాసం చేయటం అనేది వారి గౌరవానికి బంగం కలుగుతుందని పరిసయ్యులు, మత పెద్దలు వారిని దూరం పెట్టినట్లు ఈ సందర్భం బోధిస్తుంది.

ఇక్కడ మన ప్రభువైన యేసు క్రీస్తు వారు నూరు గొఱ్ఱెలను కలిగి ఉన్న గొఱ్ఱెల కాపరి గురించి బోధించే తాత్పర్యం ఏమనగా, ఒక మత పెద్దకు దేవుడు తన ప్రజల బాధ్యతను గూర్చియు, సంరక్షణ గూర్చియు, పరిచర్యను గూర్చియు మాట్లాడు చున్నాడు.

మరో కోణంలో చెప్పాలంటే, మనమందరము ఆయన కాపరులమే. మగవారిని, ఆడవారిని, మగ పిల్లలను, ఆడ పిల్లలను దేవుడు మన ముందు ఉంచి, వారిని సంరక్షించుటకు మనలను పిలుచుకున్నాడు.

ఇతరులకొరకు బాధ్యతను చేపట్టిన ఆత్మీయమైన ఏ కాపరికైన ఈ ఉపమానము వర్తిస్తుంది. చెదరిపోయి జీవిస్తున్న ఏ సహోదరి, సహోదరుని రక్షించుటకొరకు కనుపరచవలసిన మన బాధ్యతను మరియు దేవుని హృదయ వాంఛను, మన ప్రభువైన యేసు క్రీస్తు బోధనలను మరింతగా తెలుసుకోబోవుచున్నాము.

**పరిశీలన కొరకు**

- ఈ ఉపమానంలో గొఱ్ఱెల కాపరి ఎవరు? వారి బాధ్యత ఏమిటి?
- ఇక్కడ, ప్రభువైన యేసు క్రీస్తును అంగీక రించని వారిని అవిశ్వాసులగా పరిగణించ గలమా లేదా దారి తప్పిన విశ్వాసులకు కూడా ఈ ఉపమానం వర్తిస్తుందా?
- మీరు నివశించుచున్నచోట ఉన్న సమాజాన్ని కూడా పరిగణలోనికి తీసుకోండి. అక్కడ

ఎవరైన విశ్వాసులు వారి మార్గం నుండి తొలిగిపోయారా? సత్యం నుండి తొలగి పోయిన వారికొరకు లేదా క్రైస్తవ జీవితం నుండి దిగజారిపోయిన వారికొరకు మీ సంఘము ఏమి చేస్తుంది?

- ఇతరుల కొరకు దేవుడు నీకు బాధ్యతను అనుగ్రహించాడా? జాగ్రత్తగా కాపాడమని, ఆత్మనందు పోషించమని దేవుడు నీకు అప్పగించినవారు ఎవరు? దేవుడు నీకు అనుగ్రహించిన బాధ్యతను బట్టి విధేయత చూపుతావా?

ప్రార్ధన

- మనలో కొంతమంది, సత్యంనుండి తొలగి పోయి, వారి క్రైస్తవ జీవితమునుండి దారి తప్పి జీవిస్తున్నారని మీకు తెలుసా? కనుక ఒక్క క్షణం వారికొరకు ప్రార్ధన చేయండి.

- నీ బాధ్యతగా దేవుడు నీకు ఏర్పాటు చేసిన ఆత్మలను కనుపరచమని దేవుని అడుగుము. వారి కొరకు విశ్వాసముతో జీవించులాగున దేవుని ప్రార్ధించు. వారి అవసరతలో చేయ వలసిన బాధ్యతను నీకు తెలియజేయమని దేవుని ప్రార్ధించు.

- మీ సంఘ కాపరి కొరకు ఒక్క క్షణం ప్రార్థించు. దేవుడు వారికి అప్పగించిన ఆత్మలను సంరక్షించుటకు కావలసిన కృపను వారికి దయచేయమని ప్రార్థించుము.

# 2

# తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల

*"మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగి యుండగా వాటిలో ఒకటి తప్పిపోయినయెడల."* (లూకా 15:4)

స్వభావికంగా గొఱ్ఱెలు నిస్సహాయముగా ఉంటాయి. వాటికి తమను తాము రక్షించుకొనగలిగే సహజమైన సామర్ధ్యం ఉండక పోవుట వలన, వాటికి సంరక్షించేవారు చాలా అవసరం. ఒకరోజు యేసుక్రీస్తు తనను వెంబ డించే సమూహములను చూచి, కాపరిలేని గొఱ్ఱెల వలె పోల్చాడు. ఆయన తన హృదయములో కనికరపడి వారిని రక్షించుటకు కోతకు పనివారిని పంపమని తండ్రిని వేడుకొనమని శిష్యులతో చెప్పెను.

*"ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెల వలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడి, కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు. గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడు కొనుడని తన శిష్యులతో చెప్పెను."* (మత్తయి 9:36-38)

గొఱ్ఱెలకు శత్రువులు ఎక్కువే. గొఱ్ఱెలు చెదరి పోవటానికి ప్రలోభపెట్టి, వేదించే శోధనలను ఆత్మీయమైన గొఱ్ఱెల కావరి విధిగా తెలుసు కోవాలి. నిజమైన విశ్వాసులు తమ కొరకు దేవుడు ఏర్పాటు చేసిన మార్గమునుండి తప్పిపోయే కొన్ని సంఘటనలను పరిశీలిద్దాము.

## వేదాంతపరమైన దోషాలు

మొదటిగా, వేదాంతపరమైన భావనలో చెప్పాలంటే, గొఱ్ఱెలు అనేవి చేదరిపోయే లక్షణం కలిగి ఉంటాయని చెప్పొచ్చు. అవి దేవుని సత్య వాక్యము నుండి తొలగి తప్పు చేస్తాయి. ప్రకటన గ్రంథములో 2:15-16 లో చెప్పబడిన నీకొలాయితుల అసత్య బోధలకు లోనయిన పెర్గములో ఉన్న సంఘమును దేవుడు గద్దించాడు.

*"అటువలెనే నీకొలాయితుల బోధ ననుసరించు వారు నీలో ఉన్నారు. కావున మారుమనస్సు పొందుము; లేనియెడల నేను నీయొద్దకు త్వరగా వచ్చి నా నోటినుండి వచ్చు ఖడ్గముచేత వీరితో యుద్ధము చేసెదను"*

అలాగునునే, మోషె ధర్మశాస్త్రమును రక్షణ మార్గముగా బోధించే అసత్య బోధనలను విశ్వసించే గలతీయులను పౌలు గద్దించిట్లు గలతీయులకు 3:1-3లో ప్రస్తావించబడింది.

*“ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను? సిలువ వేయబడినవాడై నట్టుగా యేసు క్రీస్తు మీ కన్నుల యెదుట ప్రదర్శింపబడెనుగదా! ఇది మాత్రమే మీ వలన తెలిసికొనగోరుచున్నాను; ధర్మశాస్త్ర సంబంధ క్రియల వలన ఆత్మను పొందితిరా లేక విశ్వాసముతో వినుటవలన పొందితిరా? మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, యిప్పుడు శరీరానుసారముగా పరిపూర్ణులగుదురా?”*

ఆరోజుల్లో మతపెద్దలను పరిసయ్యులు చాలా ఎక్కువగా కొనియాడేవారు.

అదేవిధముగా, వారితో యేసుక్రీస్తు ప్రభువు వారు మత్తయి 23:15లో  మాట్లాడుచూ:

*“అయ్యో, వేషదారులైన శాస్త్రులారా, పరిసయ్యు లారా, ఒకని మీ మతములో కలుపు కొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టి వచ్చెదరు; అతడు కలిసినప్పుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు”*

యేసు ప్రభువారు చెప్పిన రీతిగా ఈ పరిసయ్యులు నరకానికి వారసులను తయారు చేసే కపట వాదులు. మత్తయి సువార్త 16:5-12 వరకు

ప్రస్తావించబడిన మోషే ధర్మశాస్త్రమును బోధించేవారిని, పరిసయ్యుల బోధనలను అంగీకరించకూడదని యేసుక్రీస్తు తన శిష్యులను హెచ్చరించాడు. అసత్య బోధనలకు తన శిష్యులు లోనవకూడదని కోరుకున్నాడు.

ఈరోజుల్లో కూడా మన చుట్టూ అసత్య బోధనలు ఉన్నాయి. నిజమైన విశ్వాసుల సహితం, ఈ అసత్య బోధనలతో మోసగించబడుచున్నారు. దేవుడు తన ప్రజల కొరకు ఏర్పాటు చేసిన మార్గమునుండి చెదరిపోవటానికి మరియు వారికొరకు దేవుడు ఏర్పరచిన ప్రణాళికకు వ్యవతిరేకముగా ఈ వేదాంత పరమైన అసత్య బోధకులు, అనేక సంవత్సరాలుగా కారణమగు చున్నారు. దేవుని పిల్లలను తప్పుడు మార్గము లోనికి దారి మల్లించే ఈ అసత్య బోధలకును పసికట్టి, దేవుని పిల్లలను అసత్య బోధనలనుండి కాపాడుటకు నమ్మకమైన కాపరి తెలుసుకోవాలి.

**పాపము**

దేవుని పిల్లలు అసత్యబోధనలను విని చెదరి పోవడమే కాకుండా వారు పాపములో కూడ పడిపోయే ప్రమాధం ఉంది. తండ్రి భార్యతో పడుకున్న వాని మీద చర్య తీసుకోనందుకు పౌలు కొరింధి సంఘమును గద్దించాడు. (1

కొరింధీయులకు 5:1 లో చూడగలరు). 2 తిమోతికి 4:10లో ఇహ లోకమును స్నేహించిన దేమా అనే వ్యక్తిని పౌలు విడిచిపెట్టడం చూస్తాము. విశ్వాసికి ఈ లోకములో అనేకమైన శోధనలు ఎదురవుతాయి. ఈ శోధనలను ఎదుర్కొనే శక్తి గొఱ్ఱెపిల్లలకి లేదు. మీ సంఘములో ఎవరైన విశ్వాసులు పాపములో పడిపోయిన దాఖలాలు ఉన్నాయో లేదో పరిశీలించండి? ఎందుకంటే, మన విరోధియైన సాతానుడు చాలా కుయుక్తిపరుడు. అంతేకాకుండా, ఈ లోకములో ఉన్నవన్ని పాపములోను, అందకారములోను పడగొట్టు ఆకర్షించు మార్గాలే.

కొన్నిసార్లు విశ్వాసములో జీవిస్తున్న విశ్వాసులు కూడా దిగజారిపోయిన విశ్వాసులను పక్కను పెట్టే అవకాశ మున్నది. మరికొన్ని సందార్భాలలో కూడ వారు దిగజారిపోయిన విశ్వాసుల యొక్క పతనాన్ని గూర్చి సిగ్గుపరచే సందర్భాలు కూడా ఎదురవుతాయి. ఆవిధముగా దిగజారిన విశ్వాసులు (గొఱ్ఱెపిల్లలు) సహవాసము లేక తప్పిపోయి తిరుగుతూ ఉంటారు. దేవుడు క్షమిస్తాడో లేదో, తోటి విశ్వాసులు కూడా చేరనిస్తారా లేదో నని తప్పిపోయిన విశ్వాసులు అనిశ్చతతో జీవిస్తుంటారు.

## దేవునితో సాన్నిహిత్యము

గొఱ్ఱెపిల్ల ఎప్పుడునూ దేవునితో సాన్నిహిత్యము కోసము తిరుగుతూ ఉంటుంది. ఎఫెసులో ఉన్న సంఘము ఇందకు ఉదాహరణ. ప్రకటణ 2:4-5 లో దేవుడు ఈ సంఘములకు ఇసురు సవాలును చదండి.

*"అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీ మీద తప్పు ఒకటి మోపవలసి యున్నది. నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము. అట్లు చేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి; లేని యెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోటనుండి తీసివేతును."*

ఎఫెసులో ఉన్న సంఘము సిద్ధాంతాలలోను, తన సాక్ష్యములోను చాలా శక్తివంతమైనది, కాని ఈ సంఘపువారు దేవుని ప్రేమను పొగొట్టు కున్నారు. ఇందుకే పశ్చాప పడకపోతే వారి దీపస్తంభమును దాని చోటనుండి తీసివేస్తానని దేవుడు ఈ సంఘపువారిని గద్దించాడు. దేవుని రాజ్య విస్తరణ విషయములో గాని, లేదా సత్యమందు గాని చిక్కుకొనుట ఎంత సులభము. దేవునిని మన వ్యక్తిగత భాగస్వామిగా తీసుకోకపోతే, మనము

దోషులుముగా మిగిలిపోతాము. మనము సత్యమందు ఆరాధించగలవేమెూ గాని, సత్యమును పంచేవారిగా ఉండలేము. కనుక దేవుని రాజ్యానికి రాజైన దేవునిని ప్రేమించుట కంటే, మనమ  దేవుని రాజ్యము కొరకు చేసే సేవను మాత్రమే ప్రేమిస్తాము.

కొన్నిసార్లు సంఘమంతా కూడా వారి మొదటి ప్రేమ నుండి దిగజారిపోయి, దాని స్థానములో భవంతులమీదకు, సేవమీదకు, సాంప్రదాయాల మీదకు మరియు సిద్ధాంతముల మీదకు వారి మొదటి ప్రేమను మళ్లిస్తారు. ఇటువంటి సందార్భాలలో దేవుని పిల్లలు దారి తప్పి దేవుని ప్రణాళికకు దూరమవుతారు. నిజానికి వారి తీరిక లేని తనం వారిని క్రీస్తు నుంచి దూరం చేస్తుంది. దేవుని యందు కలుగు సంతోషమును కోల్పోయి, సంప్రదాయాల మీద, సత్యము అని చెప్పుకుని తిరగటంమీద, వారి పరిచర్యల మీద వారు దృష్టించుతారు. కీర్తన 85:6లో, కీర్తనకారుడు తన తరములో జీవించిన ప్రజలకొరకు కూడా దేవునికి మొట్టపెట్టాడు.

*"నీ ప్రజలు నీయందు సంతోషించునట్లు నీవు మరల మమ్మును బ్రతికింపవా?"*

సేవకులందరు దేవునియందు సంతోషించుట సామర్థ్యాన్ని, కోల్పోయిన మొదటి ప్రేమను,

పరిష్కరించుకోవాలి. ఈ సామర్థ్యాన్ని కోల్పోయిన వారు విశ్వాసము కరువై మనసుయందు తృప్తి చెందక దారితప్పి సంచరిస్తూ ఉంటారు. కనుక వారు తిరిగి ఆ మొదటి ప్రేమను పొందుకోవాలి.

**సంబంధాలు**

సంఘముతో సరియైన సంబంధం లేక, కొంత మంది దేవుని పిల్లలు దారితప్పి సంచరిస్తూ ఉంటారు. ఫిలిప్పీ సంఘంలో ఉన్న ఇద్దరు స్త్రీలను వారి మధ్యలో ఉన్న సమస్యల విషయములో పౌలు వారిని ఏకమనస్సును కలిగియుండమని బ్రతిమాలెను. ఫిలిప్పీయులకు 4:2లో వ్రాయ బడినట్లు, ఆయన ఈ విధముగా మాట్లాడాడు.

"*ప్రభువునందు ఏకమనస్సుగలవారై యుండుడని యువొదియను, సుంటుకేను బతిమాలు కొను చున్నాను.*"

మన సంఘములో విశ్వాసులలో బేధములను ఎదుర్కొనుచున్నవారు ఎవరైన ఉన్నారా? తరుచుగా, ఆ బేధములు ఎట్టి ఎడబాటును కలుగజేస్తాయి? విశ్వాసులు కూడ సంఘములో పక్షపాతానికి గురి అవుతారు, క్రీస్తు శరీరమైన సంఘమునకు పక్షపాతం అనేది నష్టం కలుగజేస్తుందని అపోస్తలులడైన యాకోబు

సంఘమును హెచ్చరించాడు. యాకోబు 2:1-4 లో అపొస్తులులడైన యాకోబు చెప్పిన మాటలు చూడండి:

*“నా సహోదరులారా, మహిమా స్వరూపియగు మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన విశ్వాస విషయములో మోమాటము గలవారై యుండకుడి. ఏలాగనగా బంగారు ఉంగరము పెట్టుకొని ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన యొకడు మీ సమాజ మందిరములోనికి వచ్చినప్పుడు, మురికి బట్టలు కట్టుకొనిన దరిద్రుడును లోపలికి వచ్చిన యెడల మీరు ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన వానిని చూచి సన్మానించి–నీవిక్కడ మంచి స్థలమందు కూర్చుండుమని చెప్పి, ఆ దరిద్రునితో–నీవిక్కడ నిలువుము, లేక ఇక్కడ నా పాదపీఠమునకు దిగువను కూర్చుండమని చెప్పిన యెడల మీ మనస్సులలో భేదములు పెట్టుకొని మీరు దురాలోచనతో విమర్శ చేసినవారగుదురు కారా?”*

అపొస్తులులడైన యాకోబు తరములో ఉన్న సంఘములో వివక్షకు గురైన వ్యక్తిని పరిశీ లించండి. అతను సంఘమునకు వచ్చినప్పుడు, తోటి సంఘసభ్యులు తన సహోదరీ, సహోదరుల కంటే తక్కువ ప్రాధాన్యతను ఇస్తే, అది ఎలా ఉంటుందో ఊహించండి? అతడు సంఘానికి

మరళ వస్తాడా? కొత్తగా స్నేహించేవారిని సణుగుకొనేవారిని యేసుక్రీస్తు పలుమార్లు గద్ధించాడు. కొత్త నిబంధన సంఘము సాంస్కృతిక వివక్షలతో పోరాడింది. హెబ్రీయులను, గ్రీకు భాష మాట్లాడు యూదులు ఏవిధముగా నిర్లక్ష్యము చేసారో అపొస్తలుల కార్యములు 6:1 లో మనము చూడగలము.

*“ఆ దినములలో శిష్యుల సంఖ్య విస్తరించు చున్నప్పుడు అనుదిన పరిచర్యలో తమలోని విధవ రాండ్రను చిన్నచూపు చూచిరని హెబ్రీయుల మీద గ్రీకు భాష మాట్లాడు యూదులు సణుగసాగిరి.”*

యేసు ప్రభువువారు బావి దగ్గర సమరయ స్త్రీని దర్శించినప్పుడు కూడా ఇదే వివక్షత కనిపించింది. సమరయులతో యూదులు సహవాసము చేయరని యోహాను 4:9లో మనము చదువగలము. సమరయుల మధ్య, యూదుల మధ్యన ఉన్న వైరము వలన వారు కలసి జీవించలేకపోయారు. ఇతర క్రైస్తవ మత శాఖల అచారాలను, వారి సామాజిక ఆచారాలు అవలభించే విశ్వాసం మూలముగా కలుగు చేదు అనుభవ పక్షపాతంను బట్టి అప్పుడప్పుడు దేవుని పిల్లలు కూడా దారి తప్పి దేవుని ప్రణాళికలకు దూరంగా తిరుగుచున్నారు?

కొన్నిసార్లు విశ్వాసుల మధ్య విభేదాలు చాలా తీవ్ర సహవాసానికి కూడ ఆటంకం కలుగుతుంది. దీనికి ఉదాహరణగా, మార్కు అను మారు పేరు గల యోహాను గురించి పౌలు, బర్నాబా మధ్య అసమ్మతి తలెత్తినట్లు అపొస్తలులకార్యములు 15:37-39 లో చూడగలము.

*"అప్పుడు మార్కు అను మారు పేరుగల యోహానును వెంట బెట్టుకొని పోవుటకు బర్నాబాతో యిష్టపడెను. అయితే పౌలు, పంఫూలియలో పని కొరకు తమతో కూడ రాక తమ్మును విడిచిన వానిని వెంటబెట్టుకొని పోవుట యుక్తము కాదని తలంచెను. వారిలో తీవ్రమైన వాదము కలిగినందున వారు ఒకనిని ఒకడు విడిచి వేరైపోయిరి..."*

నేను కలిసిన విశ్వాసులలో కొంతమంది, సంఘములో వారికి ఎదురైన చేదు అనుభవము వలన, సంఘ సహవాసములో పాలు పంచు కోకుండా చాలా సంవత్సరాల నుండి తిరుగు లాడుచున్నారు. వారు ఇంక ఆ సంఘానికి ఎంతమాత్రము ఆహ్వానించబడరు. నలిగిన సాన్నిహిత్యాన్ని బట్టి, ఈ విశ్వాసులు సంఘ సహవాసము నుండి తప్పిపోయారు.

కొన్నిసార్లయితే, ఇతర విశ్వాసులనుబట్టి కూడా బాధించబడి, తేరుకోవటానికి చాలా సంవత్సరాలే పడుతుంది. జ్ఞానము కలిగిన కాపరి శత్రువు ప్రయోగించే కుతంత్రాలను గ్రహించి, సామరస్యాన్ని పెంపొందించి, బాధింపబడే విశ్వాసులు అనుభవించిన గాయాలను మాన్పడానికి అతను చేయగలిగినదంతా చేస్తాడు.

## శోధనలు మరియు పరీక్ష

మరికొన్నిసార్లు, విశ్వాసులు వారికి సంభవించే తీవ్రమైన పరీక్షలు మరియు శోధనలను బట్టి కూడా వారి విశ్వాసమునుండి తోలగిపోతారు. అప్పుడే, నాశనం చేయడానికి శత్రువు పూర్తి శక్తితో ప్రత్యక్షమవుతాడు. అప్పుడు నిజమైె విశ్వాసులు కూడా తమ దృక్పథం మరియు వారి దృష్టిని కోల్పోయే స్థాయికి సాతానుడు తీవ్రంగా కధిలిస్తాడు. కొన్నిసార్లు, విశ్వాసులు వారి విశ్వాసాన్ని ప్రశ్నించుకోవటం మొదలు పెడతారు. యేసు ప్రభువారు, తన జీవితంలో సంభవించిన గొప్ప శోధనలను ఎదుర్కొన్నప్పుడు, బాప్తీస్మము ఇచ్చు యోహాను ఆయనను ప్రశ్నించాడు. లూకా 7:20లో అతను మెస్సియా కాదా అని అతను ఆలోచించాడని కూడా మనం చదువుతాము. “ఆ మనుష్యులు ఆయన యొద్దకు వచ్చి

*రాబోవువాడవు నీవేనా? లేక మరియొకని కొరకు మేము కనిపెట్టవలెనా? అని అడుగుటకు బాప్తిస్మమిచ్చు యోహాను మమ్మును నీ యొద్దకు పంపెనని చెప్పిరి.”*

పాతనిబంధనలోని యోబు గ్రంథాన్ని జాగ్రత్తగా పరిశీలన చేస్తే, దేవుని భక్తుడైన యోబు తన పుట్టుకను గూర్చి విచారించే స్థాయికి వచ్చాడని మనము చూడగలము. యోబు భక్తునియొక్క వాఖ్యలను యోబు 3:11-14 వరకు చూద్దాము:

*“పుట్టుకలోనే నేనేల చావకపోతిని? గర్భము నుండి బయలుదేరగానే నేనేల ప్రాణము విడువకపోతిని? మోకాళ్ల మీద నన్నేల ఉంచు కొనిరి? నేనేల స్తనములను కుడిచితిని? లేనియెడల నేనిప్పుడు పండుకొని నిమ్మళించి యుందును నేను నిద్రించియుందును, నాకు విశ్రాంతి కలిగి యుండును. తమ కొరకు బీడు భూములయందు భవనములు కట్టించుకొనిన భూరాజులతోను మంత్రులతోను నేను నిద్రించి నిమ్మళించి యుందును”*

ప్రవక్తయైన ఎలిషాకు, కర్మేల్ పర్వతంపై గొప్ప పరీక్ష తరువాత, ఒక ప్రశాంతమైన చోటుకు వెళ్ళి దేవునికి మొఱ్ఱపెట్టినట్లు 1 రాజులు 19:3-4లో మనము చూడగలము :

"కాబట్టి అతడు ఈ సమాచారము తెలిసికొని, లేచి తన ప్రాణము కాపాడుకొనుటకై పోయి, యూదా సంబంధమైన బెయేర్షెబాకు చేరి, అచ్చట ఉండుమని తన దాసునితో చెప్పి, తాను ఒక దిన ప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీ వృక్షము క్రింద కూర్చుండి, మరణా పేక్షగలవాడై – యెహోవా, నా పితరులకంటే నేను ఎక్కువవాడను కాను; ఇంతమంట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్ధన చేసెను."

ఇంత గొప్ప దేవుని సేవకుడు కూడా ఇక బ్రతుకును చాలించాలనుకున్నాడు. అతడు భరించలేకపోయాడు. అతనకు సంభవించిన శోధనలు, భరించలేనంతగా విచ్చాయి. అతను తన జీవితంలో దేవుని పిలుపును సయితం విడిచి, చనిపోవాలనుకున్నాడు.

ఈ దైవజనులు తమ జీవితల కొరకు దేవుడు అనుగ్రహించిన ప్రణాళికలను కూడా ప్రశ్నించే స్థాయికి వారు వారి జీవితాలలో సంభవించిన పరీక్షలను, శోధనలను అనుభవించారు. వారు నిస్సహాయులై వారు వారి నిరీక్షణను వదులుకొనే వారిలా మారిపోయారు. ఇంటువంటి స్థితిలో ఎంతమంది విశ్వాసులున్నారు. శత్రవు దాడులు చాలా భీకరంగా ఉన్నాయి. వారు గాయపడి నిస్సహాయ స్థితికి చేరుకున్నారు.

దేవుని రాజ్య వ్యాప్తిలో మన పాత్ర ఉందా లేదా, అసలు ఏమి జరిగింది అనే అయోమయ పరిస్థితికి చేరుకున్నారు.

## నిర్లక్ష్యం

చివరిగా, సంఘములో సంభవించే నిర్లక్ష్యత వలన కొంతమంది విశ్వాసులు తప్పిపోతారు. మత్తయి 9:36-38లో యేసుప్రభవు సమూహములను చూచి కాపరి లేని గొఱ్ఱెపిల్లలని అభిప్రాయపడ్డాడు. ఆరోజుల్లో ఇశ్రాయేలులోని చాలామంది మత పెద్దలు వారికివ్వబడిన బాధ్యతలను నిర్వర్తించ లేదు. వారు దేవుని పిల్లలను సంరక్షించలేదు. పరిసయ్యులైతే, పాపులను దూరంపెట్టి, వారితో కలువనివ్వలేదు. వారి నిర్లక్ష్య ధోరణి, దేవుని పిల్లలును అసత్య బోధలోనికి పోయి, పాపపు జీవితమును జీవించే స్థితికి దారి తీసింది. దేవుని సేవకులు, ఆయన బిడ్డలను వాఖ్యము ద్వారా పోషించలేదు, వారిమీద శ్రద్ధ వహించలేదు, అదుకు ఫలితంగా, చాలామంది తప్పిపోయి గురి లేకుండ పాపంలో జీవిస్తున్నారు.

మనము ఖచ్చితంగా ఒక విష్యాన్ని గ్రహించాలి, అదేమంటే; మన శత్రువు ఎల్లప్పుడు దేవుని పనిని పాడుచేయుటలో నిమగ్నమై ఉంటాడు. సాతాను యొక్క ప్రయత్నాలన్ని దేవుని సంఘాన్ని, మరి

ముఖ్యముగా సంరక్షణ లేని దేవుని పిల్లలపై కేంద్రీకృతమై ఉంటాయి. దేవుని పిల్లలను మ్రింగివేసే విషయములో, వాడు వాడి ప్రయత్నాలను ఎంతమాత్రము ఆపడు. చాలామందే, వాడి ఉచ్చులో పడిపోతారు.

నేను ఒక విష్యాన్ని స్పష్టంగా చెప్పాలని అభిప్రాయపడుచున్నాను. మనము ఇక్కడ ఒకరి రక్షణను గూర్చి చర్చిస్తాలేదు. మనకు కలిగిన రక్షణ సురక్షితంముగా ఉన్నప్పటికిని, విశ్వాసులకు కలగు శోధనలను బట్టి వారు తప్పుడు బోధలకు, పాపకరమైన ప్రవర్తనకు లేదా సంఘమునకు దూరమవటంమనేదే సర్వసాధారణమైన సత్యము. అందుకే దేవుడు ఇటువంటి తప్పిపోయిన పిల్లల కొరకు మాత్రవేే శ్రద్ధ వహిస్తున్నాడు. యేసుప్రభువు, ఈ ఉపమానమును ఈ వాక్యముతోనే ప్రారంబించాడు. "*మీలో ఏ మనుష్యనికైనను నూరు గొఱ్ఱెలు కలిగి యుండగా వాటిలో ఒకటి తప్పిపోయినయెడల*". మన మధ్య ఉన్న తోటి విశ్వాసులు వారి మార్గం నుండి తప్పిపోవుచున్నారని మీరు గుర్తించామా? మనము వారి గందరగోళాన్ని చూసామా? మనము వారి బాధను అనుభవించామా? వారిని గురించిన బాధ్యత మనకున్నదా? ఈ నా వ్యాఖ్యానము

తప్పిపోయిన వారిని చూడటానికి మన కళ్ళు తెరవటానికి కాదు కాని, వారి అవసరతలో మనము వారి కొరకు పరిచర్య చేయుటానికి కావలసిన అవగాహణ మనకు కలుగాలన్నదే నా ప్రార్ధన.

**పరిశీలించుట కొరకు:**

- ఎవరైన విశ్వాసి శోధనలో పడి అతని లేదా ఆమె తమ దారి తప్పుతారా? నిజమైన విశ్వాసికి దేవుడు తనకు ఏర్పర్చిన మార్గమునుండి ఎలా తప్పిపోతాడు? కొన్ని ఉదాహరణలను వ్రాయండి.
- ఎప్పుడైన తప్పిపోయాను అని నీకు అనిపించిందా? అలా అనిపించటానికి కారణమేమిటి?
- మన మొదటి ప్రేమను కాపాడుకొని, దేవున్ని సేవించండం సాధ్యమేనా?
- మన సంఘములో తప్పిపోయిన విశ్వాసులు ఎవరైన ఉన్నారా? వారికి ఏవిధమైన సహాయమును చేయమని దేవుడు నిన్ను కోరుచున్నాడు.

**ప్రార్ధన:**

- దేవుడు మనకు అనుగ్రహించిన మార్గము నుండి తప్పిపోయినప్పటికిని, దేవుడు

మనలను విడిచి పెట్టనందుకు దేవునికి కృతజ్ఞతలు చెల్లించండి.

- మీకు సంభవించబోవు శోధలను ఎదుర్కొనుటకు కావలసిన బలమును, కృపను అనుగ్రహించమని దేవుని వేడుకొనండి. అటువంటి పరిస్థితులలో ఆయన దగ్గరగా చేర్చుకొనమని మనవి చేయండి.
- మీ సంఘములో తప్పిపోయిన వారిపై మరింత ప్రేమను, దయను చూపించుటకు కృపను దయచేయమని ప్రభువును వేడుకొనండి. తప్పిపోయినవారు తిరిగి వారి విశ్వాసమును పొందుకొనుటకు కావలసిన సహాయమును చేయుటకు శక్తిని అనుగ్రహించమని ప్రార్ధించండి.
- మీ సంఘ కాపరుల కొరకు ప్రార్ధించటానికి కొంత సమయాన్ని కేటాయించండి. తప్పి పోయిన గొఱ్ఱెపిల్లలను (విశ్వాసులను) కాపాడుటకు, వారిపై దయను చూపించు సామర్ధ్యము కాపరులకు అనుగ్రహించమని ప్రార్ధించండి.
- నేడు తప్పిపోయిన విశ్వాసులను నాశనం చేయటానికి ప్రయత్నిస్తున్న శక్తులను గుర్తించడానికి కావలసిన వివేచనను అనుగ్రహించమని దేవున్ని వేడుకొనండి.

# 3

# తొంబది తొమ్మిదింటిని విడిచిపెట్టి

*“…అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, ….”* (లూకా 15:4)

కాపరి తన మందలో ఉన్న ఎదో ఒక గొఱ్ఱెపిల్లలో ఒకటి తప్పిపోయినప్పుడు గాని, ప్రమాదములో ఉన్నప్పుడు గాని కాపరి చేసే సహజమైన ప్రక్రియ ఏమిటి? 4వ వచనములో యేసుప్రభు వారు చెప్పిన మాటలు చూడండి: *“…అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, ….”* ఇక్కడ యేసుప్రభు వారు చెప్పిన మాటలు ఒకసారి పరిగణలోనికి తీసుకోండి.

“విడిచిపెట్టి” అనే ఈ మొదటి మాటలు పరిగణ లోనికి తీసుకోండి. గొఱ్ఱెపిల్ల తప్పిపోయి నప్పుడు, నమ్మకమైన కాపరి, కాస్తున్న మందను వదిలిపెట్టి, తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదకటానికి వెళతాడని ఈ మాటలు సూచిస్తున్నాయి. ఎప్పుడైన మందలో ఒక గొఱ్ఱెపిల్ల తప్పిపోయినట్లయితే, దానిని వెదకి పట్టుకోవడము కాపరికి ప్రధానమైన కర్తవ్యంగా మారుతుంది. ఎందుకంటే గొఱ్ఱెపిల్ల యొక్క

బాగోగులు ఆపదలో ఉంటాయి కాబట్టి, తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల కొరకు కాపరి గుండె పగిలిపోతుంది. తాను చేయుగలిగినంత వరకు గొఱ్ఱెపిల్లను కాపడటానికి శక్తికి మించి శ్రమిస్తాడు.

అలాగునే, *"తొంబది తొమ్మిదింటిని విడిచిపెట్టి"* అనే మాటలును కూడ గమనించండి. కొన్నిసార్లు, తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను కనుగొనే సమయంలో మిగతా వాటిని కొంతసేపు విడిచిపెట్టినట్లు ఈ మాటలును బట్టి అర్ధమవుతుంది. అంతేగాని, మిగత తొంబది తొమ్మిదింటిని నిర్లక్ష్యం చేయటమని కాదు. తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదకటానికి వెళ్ళేటప్పుడు, మిగత వాటిని విడిచిపెట్టి వెళ్ళవలసి వచ్చినప్పటికి, వాటి భద్ర విషయంలో తగు జాగ్రత్తను తీసుకొనే వెళతాడు.

సుత్తితో మీ చేతి వ్రేలును గట్టిగా కొట్టుకుంటే, ఆ వ్రేలు వలన మిగతా శరీరమంతా బాధపడదా? సంఘములో జరుగుచున్న ఇదే సంగతిని అపొస్తులులడైనే పౌలు 1 కొరింధీయులకు 12:21-26లో స్పష్టంగా చెప్పాడు.

*"గనుక కన్ను చేతితో నీవు నాకక్కరలేదని చెప్పజాలదు; తల పాదములతో మీరు నాకక్కరలేదని చెప్పచాలదు. అంతేకాదు, శరీరము*

యొక్క అవయవములలో ఏవి మరి బలహీనము లుగా కనబడునో అవి మరి అవశ్యములే. శరీరములో ఏ అవయవములు ఘనతలేనివని తలంతుమో ఆ అవయవములను మరి ఎక్కువగా ఘనపరచుచున్నాము. సుందరములు కాని మన అవయవములకు ఎక్కువైన సౌందర్యము కలుగును. సుందరములైన మన అవయవము లకు ఎక్కువ సౌందర్యమక్కర లేదు. అయితే శరీరములో వివాదము లేక, అవయవములు ఒకదానినొకటి యేకముగా పరామర్శించులాగున, దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత కలతుగజేసి, శరీరమును అమర్చి యున్నాడు. కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితో కూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితో కూడ సంతోషించును."

సంఘములో దేవుడు ప్రతీ సభ్యున్ని ఒక ప్రణాళికతో సమకూర్చాడు, అయితే ఏ ఒక్క చిన్న సభ్యుడు తప్పిపోయిన సంఘమంతా బాధ పడుతుంది. దీని తాత్పర్యం ఏమనగా, తన మందలో ఉన్న ఏ ఒక్క చిన్న గొఱ్ఱెపిల్లను కూడ విశ్వాసము కలిగిన కాపరి బాధించకూడదు. కనుక తప్పిపోవుచున్న సంఘ సభ్యులను

కాపాడుటకు, సంఘ కాపరి, తాను చేయవలసిన దంతా తాను చేస్తే, అప్పుడు దేవుడు కోరుకొనిన సంఘముగా ఉంటుంది. సంఘము బలముగా ఉన్నట్లయితే, దారి తప్పిన సంఘ సభ్యులను తిరిగి తీసుకొని రావటానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. దారి తప్పిపోయిన సంఘ విశ్వాసులు విస్మరించ బడకూడదు, తిరస్కరించబడకూడదు. కనుక తిరిగి వారిని సంఘములోనికి చేర్చుకొనుటకు, ప్రతివిధమైన ప్రయత్నం చేయాలి. తప్పిపోయిన సంఘ సభ్యుడను తిరిగి తోడుకొచ్చుటలోనే సంఘము బలముగా మార్చబడి, క్రీస్తు ప్రభువు వారి శరీరములో ఒక భాగముగా మార్చ బడుతుంది.

విశ్వాసములో బలముగా జీవించుచున్న మిగతా తొంబది తొమ్మిది గొఱ్ఱెలను కాచుకొనుట గొఱ్ఱెల కాపరికి చాలా సులువు. ఎందుకంటే, తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల కంటే కూడా, ఈ తొంబది తొమ్మిది గొఱ్ఱెలు బలముగా జీవించగలవు. ఎందుకంటే, అవి కాపరితితో నిలకడగా ఉండగలవు. కొంతమంది కాపరులైతే, తప్పిపోయినవాటిని వెదుకుటలో శ్రద్ధ వహించకుండా, విశ్వాసములో నిలకడగా ఉన్నవారిపైన మాత్రమే శ్రద్ధ చూపుతారు. కాని నమ్మకమైన కాపరి, తప్పిపోయిన దానిని శత్రువు

చేతిలో వదలటానికి ఇష్టపడడు. ఎందుకంటే, తప్పిపోయిన వాటినిమిత్తం అతని హృదయము ద్రవించుపోతుంది. కనుక తప్పిపోయిన దానిని రక్షించుకొనుటకు అతడు చేయకలిగినదంతా చేసి దాని రక్షించుకొని కాపాడుతాడు.

అయితే, తొంబది తొమ్మిదింటిని ఒదలటమంటే అంత సులువు కాదు. ఇదివరకే నిలకడగాను, సౌకర్యముగాను ఉన్న తొంబది తొమ్మిది కన్నా కూడా, తప్పిపోయిన ఆ ఒక్కటిని కనుగొనటానికి చాలా ప్రయాసనే కావాలి. కాని లోకపరంగా చూచినట్లయితే, తప్పిపోయిన విశ్వాసి, సంఘ కాపరి దృష్టిలో తిరుడుబాటు చేసి ఒక తిరగబడిన విశ్వాసిగా కనిపిస్తాడు. మరి కొంతమంది సంఘ కాపరులైతే, స్థిరముగా ఉన్న విశ్వాసులను వదలిపెట్టి, తప్పిపోయిన విశ్వాసిని తిరిగి తోడుకొని వచ్చుటకు ఇష్టపడరు.

తప్పిపోయిన దానిని వెదకి వెళ్ళటమనగా, మిగతా తొంబది తొమ్మిదింటి సంరక్షణ చూడకుండా వదలి వెళ్ళటం కాదు. బైబిలు చరిత్రలో కాపరులు ఒంటరిగా పనిచేయలేదు. కాపరి తన తప్పిపోయిన దానిని వెదకి వెళ్ళేటప్పుడు, మిగతా వాటి సంరక్షణ నిమిత్తము తమ సహ పనివారికి అప్పగించేవారు. కాపరి లేనప్పుడు, వారి సహ కాపరులే వాటిని సంరక్షించేవారు.

తప్పిపోయిన దానిని వెదకి వెళ్ళేటప్పుడు, కాపరి మిగత వాటిని "అడవిలో" వదలి వెళ్ళటం గమనించండి. తొంబది తొమ్మిదింటిని అడవిలో వదలి వెళ్ళటమంటే, వాటిని ప్రమాధములో వదలి వెళ్ళటం కాదు. అడవిలో విశాల ప్రదేశములో వదలి వెళ్ళటం, ఎందుకనగా, నలుపక్కల చాలా స్పష్టంగా కనిపిస్తుంది. విశాల ప్రదేశము యొక్క ప్రయోజనము, శత్రువు ఏ ప్రక్కనుండి పొంచి వచ్చినా, కాపరి అతి సులువుగా కనిపెట్టి, గొఱ్ఱెలను కాపాడగలడు. ఈవిధముగా కాపరి గొఱ్ఱెలను కాపాడలడు. విశాలమైన ప్రదేశములో గొఱ్ఱెలను మేపటవలన, గొఱ్ఱెలు విశాలంగా తిరిగి, సంవృద్ధిగా మేయటానికి అవకాశము ఉంటుంది ఇది రెండవ ఉపయోగము. విశాల ప్రదేశములో గొఱ్ఱెలను రక్షించడం సులువు గనుక కాపరి గొఱ్ఱెలను విశాల ప్రదేశములో వదలి వెళ్తాడు. కాపరి తప్పిపోయిన దానిని వెదకి వెళ్ళేటప్పుడు, నమ్మకమైన కాపరి మిగతా గొఱ్ఱెల సంరక్షణను, పోషణను చూసే వెళతాడు.

నమ్మకమైన కాపరి తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదకి వెళ్ళేటప్పుడు, మిగిలిన తొంబది తొమ్మిది గొఱ్ఱెలు అడవిలో విశాల ప్రదేశములో సురక్షితముగా సంరక్షణలో ఉంటాయి. కాపరి

వీటిని సురక్షితమైన ప్రదేశములో వదలి వెళ్ళి, తప్పిపోయిన దానికొరకు ఒక తెలియని మారుమూల అరణ్య ప్రదేశమునకు వెళతాడు. తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదకుటలో సంబవించే కష్టాలను తదుపరి అధ్యాయులో పరిశీలన చేద్దాం.

4వ వచనమును మనము పరిగణలోనికి తీసుకున్న రీతిగానే, మనలను మనము కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను ప్రశ్నించుకోవాలి. తప్పిపోయిన లేదా దిగజారిన విశ్వాసిన తిరిగి తోడుకొను వచ్చుటలో కృషి చేయుటకు, కాపరికి కలిగియున్న హృదయాభిలాషను మనము కలిగియుందామా? తప్పిపోయి తిరుగుచున్న వారి విలువ మీ సంఘమునకు తెలుసా? దిగజారిన విశ్వాసి తిరిగి వచ్చేవరకు సంఘమంతా చాలా బాధపడుతుందని నీవు గ్రహించావా? సంఘములో ప్రతీ విశ్వాసి, ఎదో ఒక తలాంతును కలిగి ఉంటాడు. నమ్మకమైన కాపరి దీనిని గుర్తించి, మంద మొత్తానికి మేలు కలుగు నిమిత్తము, తాను చేయగలిగినదంతా చేస్తాడు. తప్పిపోయిన గొఱ్ఱెపిల్లయే కాపరి ప్రధాన లక్ష్యము. నిస్సయహాయంగా ఉన్న గొఱ్ఱెపిల్ల శత్రువుకి చిక్కి, బాధింపబడే ఆలోచన కూడా కాపరి గుండె బాధిస్తుంది. నశించిపోవు ఆత్మల నిమిత్తం ఆయాశపడే అట్టి హృదయాన్ని దేవుడు మనకనుగ్రహించును గాక.

## పరిశీలన కొరకు

- సత్యమునుండి వైదొలగి, పాపములో పడిపోయిన వారిని మీ సంఘము ఏవిధముగా చూస్తుంది?
- మీ సంఘములో ఎవరైన దిగజారిన వారున్నారా? ఉంటే, వారికొరకు ప్రభువు మీకు అప్పగించిన బాధ్యత ఏమిటి?
- దిగజారిన వారిని తిరిగి తోడుకొని వచ్చుట ఎందుకు అంత ప్రాముఖ్యము? సంఘమంతటికి శ్రేయస్సు కొరకు తప్పి పోయిన వానిని వెదకుట ఎందుకంత ప్రాముఖ్యము?
- ఈ లోకం దృష్టిలో మిగిలిన తొంబది తొమ్మిది విశ్వాసులను కాపాడుకొనుట ఎందుకంత అద్భుతమైన పనిగా ఉంటుంది? దిగజారిన విశ్వాసి తిరిగి సంఘములోనికి చేర్చబడితే, సంఘమంతటికి కలిగే మేలు ఏమిటి?
- సంఘమునుండి దిగజారిన విశ్వాసులను తిరిగి తోడుకొచ్చుటను పరిగణలోనికి తీసుకొనండి. దిగజారిన విశ్వాసి సంఘానికి ఎందుకు అవసరము? దేవుడు ఏవిధమైన తలాతులు వానికనుగ్రహించాడు? ఒకవేళ, ఆ విశ్వాసి దిగజారిపోతే, సంఘానికి ఏవిధమైన నష్టం కలుగుతుంది?

ప్రార్థన కొరకు

- మీ సంఘములో దిగజారిపోతున్న విశ్వాసులను వెదకి రక్షించుటకు మార్గములు తెరవమని ప్రభువును వేడుకోవాలి. మీ మధ్యలో అనారోగ్యముతో బాధింపబడు వారిని సేవించుట కొరకు భారమును అనుగ్రహించమని ప్రార్థించండి.
- మీ సంఘములో దిగజారుచున్న వారి నిమిత్తము ప్రార్థించుటకు కొంత సమయాన్ని కేటాయించండి. ఆయనతోను, తన బిడ్డలతోను తిరిగి సహవాసము పొందు కొనుట నిమిత్తము దిగజారిపోవుచున్న విశ్వాసులను తిరిగి తోడుకొని వచ్చి, ఆశీర్వదించమని దేవునిని వేడుకొనుము.
- ప్రతీ విశ్వాసి ఆయనకు ప్రాముఖ్యమై నందుకును, నీవు దిగజారి ధారి తప్పినప్పటికి ఆయన నీ చేయి విడువనందుకును ఆయనుకు కృతజ్ఞతలు చెల్లించుము.
- మీ మధ్యలో ఉన్న వారు దిగజారి పోతున్నప్పుడు, వారి నిమిత్తము మీకు జాలి కరుణ లేనందుకు క్షమించమని దేవునిని వేడుకొనండి.

4

# తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదక వెళ్ళుట

*"...అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరకు వరకు దానిని వెదక వెళ్లడా?"* (లూకా 15:4).

తప్పిపోయిన గొఱ్ఱెపిల్లకొరకు, కాపరి కలిగియున్న హృదయమును చివరి అధ్యాయములో మనము చూస్తాము. మనము ఈ 4వ వచనమును కొనసాగిస్తుండగా, కాపరి తప్పిపోయిన తన గొఱ్ఱెపిల్లను వెదక వెళ్ళుటలో మిగతా తొంబది తొమ్మిదింటిని ఒదలి వెళ్ళుటను మరియు దానిని కనుగొనేంత వరకు తాను వెదకినట్లు, మనము చూస్తాము. ఈ వాక్య భాగములో "వెదక వెళ్ళుట" అనే పదములను పరిగణించాలి. వెదక వెళ్ళుట అనే పధాలు చాలా విషయాలను సూచిస్తాయి.

దిగజారిన విశ్వాసి కొరకు ప్రార్ధించటానికి సమయము కలిగి యుంటే, ఈ వాఖ్య భాగములో పొందుపరచిన వెదక వెళ్ళుట అనే పదాలు దిగజారిన వారికొరకు ప్రార్ధించమని సూచిస్తాయి. ఎవరైన సహోదరీ, సహోదరుడు అక్కరలో

ఉన్నప్పుడు, నీ విశ్వాసమును కార్యచరణలో పెట్టమని అపొస్తులులడైన యాకోబు, తన పాఠకులను ప్రోత్సహిస్తున్నాడు. మీలో ఎవడైనను శరీరమునకు కావలిసిన వాటిని ఇయ్యక, సమాధానముగా వెళ్లుడి అని చెప్పేవారిని యాకోబు గద్దిస్తున్నాడు. యాకోబు 2:15-17 లో చూడండి.

"*సహోదరుడైనను సహోదరియైనను దిగంబరులై ఆ నాటికి భోజనము లేకయున్నప్పుడు, మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యక - సమాధానముగా వెళ్లుడి, చలి కాచుకొనుడి, తృప్తిపొందుడని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును*"

నిజమైన కరుణ అనేది నోటి మాటలు మరియు సానుభూతి కన్నా గొప్పది. కరుణ అనేది తక్షణ కార్యచరణ మరియు త్యాగము కలిగి ఉంటుంది. ప్రతి విషయము దానంతట అదే జరుగుతుందిలే అని కాపరి సరిపెట్టుకోడు. తాను తక్షణము ఏదొకటి చేయుటనారభిస్తాడు. తప్పిపోయిన దానిని వెదకి తెచ్చుటకు, తాను అవసరమైన త్యాగానికి పూనుకుంటాడు.

తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదక వెళ్ళే సమర్పణ అనేది మురికిని అంటిచుకొనే ప్రక్రియ మరియు ప్రయాస అని చాలామంది అభిప్రాయము. యేసుప్రభువు వారు పాపులతోను, సుంకర్లుతోను స్నేహము చేసినందుకు నేరారహాపనను ఎదర్కొన్నాడు. ఆయన వారితో కలసి భోజనము చేసాడు. ఇందు నిమిత్తము, ఆనాటి మత పెద్దలు ఆయనను చాలా ఇబ్బంది పెట్టారు. ఈ విషయమై వారు పాపులతో ఆయన ఎందుకు కలసి భుజించారని, శిష్యులను మార్కు 2:16లో వారు ప్రశ్నించారు.

*"పరిసయ్యులలోనున్న శాస్త్రులు ఆయన సుంకరులతోను పాపులతోను భుజించుట చూచి–ఆయన సుంకరులతోను పాపులతోను కలిసి భోజనము చేయుచున్నాడేమని ఆయన శిష్యుల నడుగగా"*

విశ్వాసమునుండి తొలగిపోయి దిగజారిన వారితో కలసి సహవాసము చేసి "మురికి అంటించు కోవటం" ఈ మత పెద్దలకు ఇష్టపడుట లేదు.

ఏది ఏమయినప్పటికి, నిజానికి, నశించిన దానిని వెదకి రక్షించుటకు మనము వెళ్ళుటకు, వారు ఎక్కడ ఉంటారో అక్కడికి వెదక వెళ్ళాలి. "పాపుల"తో మాట్లాడుటకు, మనము భయము

కలిగి యున్నయెడల, మనము వారిని ఎప్పటికి చేరుకుంటాము? కాని యేసు ప్రభువారు మాత్రం పాపులను దర్శించారు. అంతేకాకుండా, ఆయన వారితో కలసి భుజించారు, సహవాసము చేసారు, కాని వారి యొక్క పాపాలలో పాలుపంచుకోలేదు. అంతేకాకుండా, వారిని తాకుటలో కాని, వారితో కలసి స్నేహము చేయుటలోనే కాని ఆయన వెనుకాడలేదు, భయపడలేదు.

తప్పిపోయిన గొఱ్ఱెపిల్లలను కాపాడటానికి మనము వెళ్ళకుండా ఉండటానికి శత్రువు మనలను భయపెడతాడు. యేసుప్రభువారి కాలములోని, మత పెద్దలు పాపులను, తప్పిపోయిన వారిని కనీసం తాకటానికి తమ పరువు పోతుందోమేనని భయపడేవారు.

కనుక విశ్వాసులైన వారు దిగజారిపోయి పాపములో జీవించు వారిని చూచి ఏమను కుంటారు? వారిని తిరిగి విశ్వాసములోనికి రావాలని కోరుకుంటారా? లేదా అలా అవిశ్వాసములోనే విశ్వాసమును కోల్పోయి జీవిస్తారు అని అనుకుంటారా? తప్పిపోయిన వారి కొరకు వెదకి వెళ్ళడమంటే, పాపములో జీవించేవారితోను, సుంకర్లతోను సహవాసము

చేయుడమా? సువార్త పరిచర్య అంటే సౌకర్యాలను, సురక్షితమైన జీవితమును వదలిపెట్టి మురికి ప్రాంతాలలో తిరగడమా? మరియు సువార్త పనిలో అసహాస్యము, తిరస్కరణ ఉంటుందా? మీ కీర్తిని కోల్పోయి ఆపార్ధపు పాలవడమా సువార్త పని అంటే. తప్పిపోయిన వారిని వెదకి రక్షించాలంటే, త్యాగ భరితమైన జీవితం కల్గి ఉండాలి.

సువార్త పని కొరకు మన కీర్తిని మాత్రమే త్యాగం చేస్తే సరిపోదు. నీ సమయాన్ని, కొంత వ్యయాన్ని, నీ ప్రయాసను మరియు నీవు కలిగి ఉన్న వనరు లన్నిటిని నీవు త్యాగం చేయలసి ఉంటుంది. తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదకి వెళ్ళిన కాపరికి అది ఎంతకాలంలో దొరుకుతుందో తేలీదు. అయినప్పటికి మీరు ఇక్కడ గమనించవలసినది ఏమనగా, "*తప్పిపోయినది దొరుకేంత వరకు*" వెదకునటువంటి బాధ్యతను.

దారి తప్పిన విశ్వాసులను పట్టించుకోకుండా, సంఘములో ఉన్న విశ్వాసులను సహితం బాధిస్తూ సేవ చేసే వారికి ఈ విధమైన బాధ్యత ఉండదు. అటువంటి సందార్భాలలో, విశ్వాసులు స్వస్థత కలిగి తిరిగి విశ్వాసములోనికి రావటానికి చాలా

సంవత్సరాలు పడుతుంది. అయితే ఇటువంటి విశ్వాసులను వెదకి రక్షించే తరుణంలో శత్రువు మనం సాధించే పరిచర్యపై దాడి చేయటానికి ప్రయత్నం చేస్తాడు.

అంతేకాకుండా, తప్పిపోయిన విశ్వాసుల మానశికమైన స్థితిగతిని కూడా మనము గమనించాలి. ఇంటువంటి పరిచర్యలో నిరాశ, నిశ్పృహ అనేది చాలానే ఉంటుంది. అటువంటి సందర్భంలో మనము ఏవిధమైన పురోగతి సాధించకపోటం కాస్త అశ్చర్యముగానే ఉంటుంది. కొన్ని సందర్భాలలో, మన ప్రయత్నానికి పెద్దగా పురోగతి కనపడదు. అయితే, పాతనిబంధన కాలంలో కూడా దారి తప్పిన ప్రజలు ప్రవక్తలు చెప్పే సందేశమును కూడా తిరస్కరచడం అనేది ప్రవక్తలకు కాస్త నిరుత్సాహాముగానే ఉండేది. యిర్మియా 15:15-18 లో వ్రాయబడిన యిర్మియా భక్తుని యొక్క అంగలార్పును చూడంది.

"*యెహోవా, నా శ్రమ నీకే తెలిసియున్నది; నన్ను జ్ఞాపకము చేసికొనుము, నన్ను దర్శించుము, నన్ను హింసించు వారికి నాకొరకై ప్రతిదండన చేయుము, నీవు దీర్ఘశాంతి కలిగినవాడవై నన్ను*

కొనిపోకుము, నీ నిమిత్తము నాకు నింద వచ్చుచున్నదని తెలిసికొనుము. నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితిని; సైన్యముల కధిపతివగు యెహోవా, దేవా, నీ పేరు నాకు పెట్టబడెను గనుక నీ మాటలు నాకు సంతోషమును నా హృదయమునకు ఆనందమును కలుగజేయుచున్నవి. సంతోషించు వారి సమూహములో నేను కూర్చుండలేదు నేను ఉల్లసింపలేదు. కడుపు మంటతో నీవు నన్ను నింపియున్నావు గనుక, నీ హస్తమునుబట్టి నేను ఏకాకినై కూర్చుంటిని. నా బాధ యేల యెడతెగనిదాయెను? నా గాయము ఏలా ఘోరమైనదాయెను? అది స్వస్థత నొందకపోనేల? నిశ్చయముగా నీవు నాకు ఎండమావుల వవుదువా? నిలువని జలముల వవుదువా? ”

కాపరి తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను వెదకి వెళ్ళి దానిని శత్రువు యొక్క కోరల నుండి విడిపించే క్రమములో శత్రవు యొక్క కోపాన్ని కూడా ఎదొర్కొనవలసి ఉంటుంది. అయితే శత్రువును ఎదుర్కొనడం అనేది కాపరిగా దావీదునకు తెలుసు. 1 సముయేలు 17:34–34 లో దావీదు ఇలా చేబుతున్నాడు.

“అందుకు దావీదు సౌలుతో ఇట్లనెను–మీ

*దాసుడనైన నేను నా తండ్రియొక్క గొఱ్ఱెలను కాయుచుండగా సింహమును ఎలుగుబంటియును వచ్చి మందలో నుండి ఒక గొఱ్ఱెపిల్లను ఎత్తికొని పోవుచుండగ నేను దానిని తరిమి చంపి దాని నోటనుండి ఆ గొఱ్ఱెను విడిపించితిని; అది నా మీదికి రాగా దాని గడ్డము పట్టుకొని దానిని కొట్టి చంపితిని."*

తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను శత్రువు యొక్క కోరల నుండి రక్షించడానికి వెళ్ళినప్పుడు, మనము శత్రువు కోపాన్ని కూడాఎదుర్కొనవలసి ఉంటుంది. సింహము గాని, ఎలుగుబంటి గాని అయితే తాము వేటాడినదానిని పోరాడకుండా వదలిపెట్టవు. తన మందనుండి వేటాడిన గొఱ్ఱెపిల్లను సింహాం నుండి గాని ఎలుగుబంటి నుండి గాని విడిపించటానికి తాను ప్రమాదము మందు పోరాడవలసి ఉంటుంది. కనుక తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను రక్షించే క్రమమంలో కాపరి తాను మరణించటానికైనను సిద్ధపడాలి. యోహాను 10:14-15లో యేసు ప్రభువువారు, మనకు సరిగ్గా ఈ విధముగా భోదించారు :

*"నేను గొఱ్ఱెల మంచి కాపరిని. తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో నేను తండ్రిని ఏలాగు ఎరుగుదునో అలాగే నేను నా గొఱ్ఱెలను*

ఎరుగుదును, నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును. మరియు గొఱ్ఱెల కొరకు నా ప్రాణము పెట్టుచున్నాను.”

అయితే సేవా పరిచర్య చేసే వారందరు ఈ విధమైన సమర్పణ జీవితం జీవించరు. అయితే తప్పిపోయిన వారిని వెదకి రక్షించే కొరత చాలానే ఉన్నది. ఈలానే యేసు ప్రభువు వారు కూడా కొరతను బట్టి పరిచర్య చేసారు. మనము ఆయనను వెంబడింపగోరితే, తప్పిపోయిన వారికొరకు మన జీవితాలను సమర్పించుకోవాలి. ఎందుకంటే, మనము తప్పిపోయిన వారికొరకు లేక్కచెప్పవలసి ఉంటుంది.

తప్పిపోయిన వారిని వెదకి రక్షించడం కొంత ఖర్చుతో కూడుకున్నది. ఈవిధమైన పరిచర్యను చేయబూనిన వారు, తమ జీవతాలను, తమ కీర్తిని, తమ వనరులను, తమ సమయాన్ని ఖచ్చితముగా త్యాగము చేయాలి. కాపరి తన ద్యాస అంత కూడా ఎల్లప్పుడు తప్పిపోయి దారితప్పిన వారిని వెదకి రక్షించేటట్లు ఉండాలి. కాపరిగా నీకు ఇటువంటి సమర్పణను కలిగియున్నావా? దిగజారిన వారికొరకు మీ సంఘమునకు ఈ విధమైన సమర్పణ ఉన్నదా?

## పరిశీలన కొరకు

- చెదరిపోయినవారిని వెదకి రక్షించాడానికి అయ్యే మూల్యమెంత?
- చెదరిపోయిన వారిని రక్షించేటప్పుడు సంభవించు ప్రమాధమేమిటి? తప్పిపోయిన వారిని రక్షంచుటకు ఏవిధమైన శత్రువులను ఎదుర్కోవాలి?
- చెదరిపోయిన వారి కొరకు మనము సంఘములో ఏ విదమైన ప్రత్యేకతను ఇచ్చారు? నశించినవారి కొరకు, తప్పిపోయినవారి కొరకు యేసు ప్రభువారు ఏవిధమైన ప్రత్యేకతను ఇచ్చారు? తప్పిపోయిన వారికొరకు ఒక ప్రత్యేకతను ఇచ్చినట్లు, ఆయన ఏవిధముగా నిరూపించుకున్నారు? కనుక తప్పిపోయిన వారిపట్ల మీ సంఘములో ప్రత్యేకతను ఇచ్చినట్లు మీ ప్రేమను ఏవిధముగా కనుపరుచు కుంటారు?

## ప్రార్ధన కొరకు

- మీ మధ్యలో తప్పిపోయిన వారికొరకు ఒక స్థానము కల్పించుటకు ఒక గొప్ప దయను మీకనుగ్రహించులాగున ప్రభువును వేడుకొనండి.

- నీవు దేవుని నుండి తప్పిపోయినప్పుడు, ఆయను నీపై చూపించిన ప్రేమకై ఆయనకు కృతజ్ఞత స్తుతులు చెల్లించుము.
- శత్రువును జయించుటకు దేవుడు నీకనుగ్రహించిన కృపను బట్టి ప్రభువునకు కృతజ్ఞత స్తుతులు చెల్లించుము.
- తప్పిపోయిన వారికొరకు, నీవు చేయకలిగిన మార్గమును చూపించమని దేవునిని వేడుకొనుము.
- నీకు తారసపడిన తప్పిపోయిన ప్రజలపట్ల నీకు కరుణ లేనందుకు క్షమించమని దేవునిని ప్రార్థించుము.

# 5

# అది ఆయనకు దొరికినప్పుడు

"అది దొరకినప్పుడు సంతోషముతో దానిని భుజముల మీద వేసికొని యింటికి వచ్చి తన స్నేహితులను పొరుగు వారిని పిలిచి," (లూకా 15:5).

కాపరి తప్పిపోయిన తన గొఱ్ఱెపిల్లను కనుగొన్నప్పుడు తనకు తలిగిన సంతోషమును ఈ 5వ వచనములో మనము చూడగలము. ఈ అధ్యాయములో పొందుపరిచిన "సంతోషముతో దానిని భుజముల మీద వేసికొని" అను వాక్యము మీద నేను పరిశీలన చేయగోరుచున్నాను.

తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను కనుగొన్నప్పుడు, కాపరి పలు రకాలుగా స్పందించవచ్చును. అతను కోపపడవచ్చు. ఆ గొఱ్ఱెపిల్లను కనుగొనుటలో కాపరికి చాలా వ్యయ ప్రయాస అయ్యి ఉండ వచ్చును. ఆ గొఱ్ఱెపిల్ల వలన కాపరికి చాలా వ్యయ ప్రయాస కలిగినందువలన, కాపరి యొక్క మొదటి స్పందన మందలించేదిగాను లేదా శిక్షించేదిగాను ఉండవచ్చును.

గొఱ్ఱెపిల్లను నేరము చేసినట్లు పరిగణించి నిందించవచ్చును కూడా. అలాగునే, దాని తప్పిదములను ఎత్తిచూపవచ్చును. దానిని, విశ్వాసము లేనిదానిగాను, ఆత్మీయత లేనిదానిగాను, నిర్మళమైన మనసు లేనిదానిగాను పరిగణించవచ్చును. వాస్తవానికి ఈ సగంతులన్ని నిజమే కావచ్చును కాని, కాపరి తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను కనుగొన్నప్పుడు, ఈ బావోద్వేగా లన్ని తన మొదటి స్పందనగా ఉండవు.

కాపరి స్పందనను ఈ ఉపమానములో గమనించండి. తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను కనుగొన్నప్పుడు, కాపరి దానిని సంతోషముతో భుజముల మీద వేసికొన్నట్లుగా యేసు ప్రభువు వారు మనకు బోధించారు. సంతోషము అనేది కాపరి యొక్క మొదటి స్పందనగా ఉంది. కాపరి యొక్క సంతోషము మనకు ఏవిధమైన వైఖరిని తెలియజేస్తుంది? ఈ వైఖరి ప్రయాసను సూచిస్తాలేదుకాని, దైవికమైన జీవన విధానమును, లేదా ప్రాధమికముగా సత్యమను రక్షించేదిగాను ఉంది. ఇది ఇలా ప్రాముఖ్య మైనదిగా ఉండవచ్చును గాని, కాపరి యొక్క అందోళనంతా తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల మీదే ఉంది. అసలు గొఱ్ఱెపిల్ల ఎందుకు

తప్పిపోయి తిరిగిందోనన్న కారణాలు, వాటి పరిస్థితులను తరువాత పరిశీలన చేద్దాం. ఏది ఏమైన ప్రస్తుతానికి తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల గురించి పరిశీలన చేద్దాం.

కాపరి, గొఱ్ఱెపిల్లను పట్టుకొని తన భుజముల మీద వేసుకొను విషయంలో మనము మరిన్ని సంగతులను గురించి గమనించాలి. మొదటిగా, తప్పిపోయి తిరుగుతున్న గొఱ్ఱెపిల్లను ముట్టు కొనుటకు కాపరి భయపడలేదన్న విషయాన్ని మనము మొదటిగా గమనించాలి. ఇక్కడ కాపరి యొక్క వైఖరి, నేడు మన మధ్య ఉన్న కాపరివలే లేదన్న విషయాన్ని మనము మొదటినుంచి గమనించాలి. నేటి కాపరులైతే పాపులతో సహవాసము చేయటానికి ఇష్టపడరు. వీరు పాపులను ముట్టుకోరు సరికదా, వారి మధ్య కూడా ఉండటానికి ఇష్టపడరు. ఇదే విషయాన్ని లూకా 7:36-39 లో "పాపాత్మురాలైన" యొక స్త్రీ యేసు ప్రభువారి పాదములను అత్తరుతో తడుపు సందర్భంలో తేటగా చూడగలము.

*"పరిసయ్యులలో ఒకడు తనతో కూడ భోజనము చేయవలెనని ఆయననడిగెను. ఆయన ఆ పరిసయ్యుని యింటికి వెళ్ళి, భోజనపంక్తిని*

కూర్చుండగా ఆ ఊరిలో ఉన్న పాపాత్మురాలైన యొక స్త్రీ, యేసు పరిసయ్యుని యింట భోజనమునకు కూర్చున్నాడని తెలిసికొని, యొక బుడ్డిలో అత్తరు తీసికొనివచ్చి వెనుకతట్టు ఆయన పాదముల యొద్ద నిలువబడి, యేడ్చుచు కన్నీళ్ళతో ఆయన పాదములను తడిపి, ఆన తలవెంట్రకలతో తుడిచి, ఆయన పాదములను ముద్దుపెట్టుకొని, ఆ అత్తరు వాటికి పూసెను. ఆయనను పిలిచిన పరిసయ్యుడు అది చూచి – ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన యీ స్త్రీ ఎవతెయో ఎటువంటిదో యెరిగి యుండును; ఇది పాపాత్మురాలు అని తనలో తాననుకొనెను."

అయితే యేసుప్రభు వారు పాపులతో సహవాసము చేయుటలో ఎవరికి భయపడలేదు, అంతే కాకుండా వారిమధ్యనే జీవించేవారు. వాస్తవంగా చెప్పాలంటే కాపరి తన గొఱ్ఱెపిల్లను తన భుజముల మీద వేసుకొని మోసాడని ఈ వాఖ్య భాగము చెబుతుంది. ఆయన తన గొఱ్ఱెపిల్లల యొక్క బలహీనతను గుర్తించి, వాటిని కాపాడు టకు అక్కడకు చేరుకున్నాడు. ఆ గొఱ్ఱెపిల్లను ఎత్తుకొనేటప్పుడు ఒంటికి మురికి అవుతుందని

భయపడలేదూ, అలాగుననే వాటి ఎత్తుకొనే టప్పుడు, ఇతరులకు భయపడలేదు.

ఈ వాఖ్య భాగాన్ని పరిశీలిస్తున్నప్పుడు, అసలు కాపరి ఎందుకు ఆ గొఱ్ఱెపిల్లను భుజముల మీద ఎక్కించుకున్నాడు? అనే సందేహము కలగవచ్చు. దానికి చాలానే కారణాలున్నాయి.

మొదటిగా, గొఱ్ఱెపిల్ల తనంతట తాను నడవగలిగే ఓపిక దానికి లేదు. అదేవిధంగా, దాని విశ్వాసము దొంగిలించబడింది. శత్రువు దాని మనసును, ఆత్మను విధ్వంసం చేసాడు. శత్రువు దానికి అబద్ధాలు చెప్పి రోడ్డున పడవేసి కనీసం తిరిగి సహవాసమునకు సయితం రానివ్వకుండా చేసాడు.

రెండవదిగా, ఒకవేళ గొఱ్ఱెపిల్ల అవిటితనంనకు భయమునకు, గురై ఉండవచ్చును. ఒకవేళ, తిరిగి సహవాసమునకు తిరిగి వద్దామని భావించిన సంఘంపువారు సరిగ్గా స్పదించకపోయి ఉండవచ్చును.

అది తప్పిపోయి తిరిగేటప్పుడు సంఘపువారు దానికొరకు ఏమనికొని ఉండవచ్చును. వారు దానిని తిరిగి చేర్చుకొనుటకు అంగీకరిస్తారా?

లేదా తేడాగా చూస్తారా? సిగ్గుపరచడం లేదా ఇబ్బంది పెట్టడం అనేది కొన్నిసార్లు చాలా బాధను కలిగిస్తుంది.

మూడవదిగా, గొఱ్ఱెపిల్ల చాలా దారుణముగా బాధించబడింది, కనుకనే తిరిగి సంఘములోనికి చేరుటం అంత కష్టంగా మారింది. కనుక మిగత గొఱ్ఱెలతో పాలుపొంచుకోవటానికి అంది సింద్ధంగా లేదు. సరిగ్గా ఇలానే జరుగుతుంది, తప్పిపోయిన వారు తిరిగి రాలేకపోవటానికి. కనుక, తిరిగి సంఘములోనికి వచ్చుటకు వీరికి చాలా సమయము పడుతుంది. అయితే, కాపరి భుజముల మీద వాటికి స్వస్థత కలిగి బలమును పుంజుకుంటుంది.

గొఱ్ఱెపిల్లను కాపరి తన భుజముల మీద ఎక్కించుకొనుట ద్వారా తన సంరక్షణను, కరుణ ప్రేమలను మనకు తెలియజేస్తున్నాడు. తప్పిపోయిన గొఱ్ఱెల పట్ల ఆయన చూపించు ప్రేమ, ఆప్యాయతలకు సూచనగా ఉంది. కాపరి తన గొఱ్ఱెపిల్లను భుజముల మీది ఎక్కించుకొని కఠినమైన, ప్రాంతము నుండి తోడుకొనివచ్చి మందలో కలుపుతాడు. ఒకవేళ గొఱ్ఱెపిల్ల అతి చిన్నపిల్ల అయితే, దానిని కాపరి తన

అరిచేతులతో మోస్తాడు. ఒకవేళ పెద్ద గొఱ్ఱెపిల్ల అయితే, అది కుంటుచున్నట్లయితే దాని భుజముల చుట్టు తన చేతులతో పట్టుకొని తోడుకొని వస్తాడు. ఇదే దయ, ప్రేమ, వాత్సల్యతను సూచిస్తుంది.

అయితే, మన మధ్యలో ఉన్న మన తోటి విశ్వాసి తన మార్గమును తప్పి విశ్వాసమునుండి తప్పిపోయినట్లయితే, వారిపట్ల మనము కలిగి ఉండవలసిన బాధ్యతను ఈ వాఖ్య భాగము ఏవిధముగా బోధిస్తుంది? తప్పిపోయినటువంటి మన తోటి సహోదరి, సహోదరునకు మనము ఎలా సహాయ పడాలి? ఇక్కడ నేను కొన్ని అచరణాత్మక సూచనలు ఇస్తాను.

## తప్పిపోయిన వారిని హత్తుకొనండి

కాపరి గొఱ్ఱపిల్లను ఎత్తుకొని తన భుజముల మీద పెట్టుకొని, దానిని హత్తుకొనుట ద్వారా తన సహాయమును, అంగీకారమును కనుపరిచాడు. అదేవిధంగా, తప్పిపోయిన వారు తిరిగి సంఘములోనికి చేరుటకు వారికి మీరు మీ స్నేహపూర్వకమైన ప్రోత్సాహాన్ని అందించాలి. చాలా మంది విశ్వాసులు, తోటి విశ్వాసులపై

పితూరీలు మాట్లాడుకొనుటకు, విమర్శించటానికి, వారిని దూరం పెట్టడానికి సంఘమునకు వస్తారు. అయితే కొన్నిసార్లు తప్పిపోయిన వారిని చాలా చులకనగా చూసారు. సంఘములో ఏ విశ్వాసి అయిన దిగజారిపోతే, వారు తిరిగి సంఘము లోనికి చేర్చబడుటకు సంఘము వారిని అర్ధంచేసుకుని, క్షమించాలి. అయితే తప్పిపోయిన వారినుండి పాపముతో కూడిన జీవితమును, తప్పుడు బోధలను ప్రోత్సహించకుండా, ఓపిక కలిగి, సహనముతో మన తోటి సహోదరీ, సహోదరులను విశ్వాసముతో వెదకి, వారిని తిరిగి సంఘములో కలపాలి. ఇక్కడ గమనించవలసిన విషయము ఏమనగా కాపరి తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను చాలా సున్నితంగా ప్రేమతో తన భుజములమీద వేసుకొన్నట్లు మన ప్రేమను కనుపరచాలి. ఎందుకనగా ఆయన మనకు ఒక మాదిరికరమైన జీవితమును కనుపరిచాడు. అదే విధముగా, తప్పిపోయిన కుమారుని ఉపమానములో తన కుమారుడు తిరిగి ఇంటికి వచ్చినప్పుడు కలిగిన తండ్రి యొక్క స్పందనను గమనించండి. కుమారుడు తన వారసత్వంగా వచ్చిన సొత్తు వృధా చేసి, విచ్చరవిడి జీవితం జీవించి తిరిగి తన తండ్రి ఇంటికి వచ్చాడు.

“వాడింక దూరముగా ఉన్నప్పుడు తండ్రి వానిని చూచి కనికరపడి, పరుగెత్తి వాని మెడమీదపడి ముద్దు పెట్టుకొనెను. అప్పుడు ఆ కుమారుడు అతనితో–తండ్రీ, నేను పరలోకమునకు విరోదముగాను నీ యెదుటను పాపము చేసితిని; ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాననెను. అయితే తండ్రి తన దాసులను చూపి –ప్రశస్త వస్త్రము త్వరగా తెచ్చి వీనికి కట్టి, వీని చేతికి ఉంగరము పెట్టి, పాదములకు చెప్పులు తొడిగించుడి; క్రొవ్విన దూడను తెచ్చి వధించుడి, మనము తిని సంతోషపడుదము; ఈ నా కుమారుడు చనిపోయి మరల బ్రదికెను, తప్పిపోయి దొరకెనని చెప్పెను; అంతట వారు సంతోషపడసాగిరి.” (లూకా 15:20–24)

తప్పు ఒప్పులను ఎంచని, నేరారూపణ చేయని తండ్రి ఇంటికి ఈ తప్పిపోయిన కుమారుడు తిరిగి వచ్చాడు. సంతోషముతో చేర్చుకొనే తండ్రి ఇంటికి వచ్చాడు. దిగజారిన విశ్వాసులు సంఘమునకు తిరిగి వచ్చినప్పుడు, ఇదేవిధమైన వాతావరణ మును సంఘములో ఉండేటట్లు చూడాలి.

## వారి భారమును భరించాలి

కాపరి తప్పిపోయిన తన గొఱ్ఱెపిల్లను కను గొన్నప్పుడు దానిని ఎత్తుకొని తన భుజముల మీద ఎంక్కించుకొని దాని భారమునంతా భరించినట్లు గమనించండి. ఒక కఠనమైన మురికి స్థలములో ఉన్న గొఱ్ఱెపిల్ల భారమును మోసి తిరిగి మందలో కలపటానికి తీసుకొస్తున్న సంధర్భాన్ని ఊహించండి. దాని వీపు అంతా బురదతోను, గాయములతోను నిండిపోయింది. బహుశా, రక్తముకారి తన వస్త్రము రక్తపు మరకలతో నిండిపోయి ఉండవచ్చును. నీవు ఇదువరకెప్పుడైన తప్పిపోయి తిరుగుచున్న వారి భారమును భరించావా? నీవు ఎప్పుడైన కుర్చొని వారి బాధను విన్నావా? గాయపడి దిగజారిన విశ్వాసి, ఇతర విశ్వాసులతో కోపముతోను, చిరాకుగాను వ్యవహరిస్తాడు. కొన్నిసార్లు తను తప్పిపోయి దారి తప్పే గుణము ఇతలను బాధిస్తుంది. తప్పిపోయి తిరిగే వారి భారము మోయడమంటే, వారికి ఆశ్రయమును నిచ్చి, వారి భాదలను, సమస్యలను విని, వారి సమస్యలను పరిష్కరించటానికి ప్రయత్నం చేయాలి. వారి బావోద్వేగాలకు అనుగుణంగా సలహా సూచనలు ఇచ్చి వారిని తిరిగి సంఘములోనికి చేర్చే ప్రయత్నం చేయాలి.

## మరళ సంఘములోనికి, సంఘ పరిచర్యలలోనికి వారిని చేర్చుకోవాలి

కాపరి తప్పిపోయిన తన గొఱ్ఱెపిల్లను ఎత్తుకొని తన భుజముల మీద పెట్టకొనెటప్పుడు, గాయపడిన ఆ గొఱ్ఱెపిల్ల స్వస్థపడి తన మందలో కలపాలనే లక్ష్యం అతనికి ఉంటుంది. అలాగునే, నమ్మకమైన సంఘ కాపరి కూడా దేవుని రాజ్యము కొరకు పనిచేసే ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తాడు. కనుక సరిగ్గా ఇదే లక్ష్యం కాపరి మనసులో ఉంటుంది.

చాలాకాలం క్రితం, నాకు పిలిప్పైన్స్ దేశములో ఉన్న ఒక జైలులో దేవుని వాక్యము చెప్పే అవకాశం వచ్చింది. దేశములోనే అతి భయకరమైన ఖైదీలను బందించే ఈ జైలు భద్రతా పరముగా అతి పఠిష్టమైనది. అయితే ఈ జైలులో వందలాదిమంది ఖైదీలు ప్రభును తెలుసు కొనుటకు దేవుడు గొప్ప కార్యం చేసాడు. వాస్తవానికి, దేవడు తన పరిచర్యను చేయటానికి ఖైదీలలో కొంతమందిని పిలుచుకున్నాడు. 150మందితో క్రైస్తవ పనివారి సదస్సులో వాఖ్యమందించుటకు నన్ను పిలిచారు. అయితే, ఆ సదస్సులో పాల్గొన్నవారంత ఖైదీలే కాని తోటి

ఖైదీలకు క్రీస్తు నామములో పరిచర్య చేయుట కొరకు దేవుని పిలుపును పొందుకొన్నవారె. కాని విషయాన్ని నేను నమ్మలేకపోయాను. దేవుడు అద్భుతమైన రీతిలో వారి తోటి ఖైదీలకు పరిచర్య చేయుట కొరకు వారికి సహాయం చేసాడు. సంఘాన్ని హింసించిన పౌలును దేవుడు పిలుచుకొని అనేకమందికి గొప్ప రాయబారిగా చేసాడు. అలాగునే, మోసం చేసిన, హత్యలు చేసిన, వ్యభిచారము చేసిన దావీదునే దేవుడు పిలుచుకొని ఇశ్రాలయేలీయులకు గొప్ప రాజుగా చేసాడు. దేవునిని మూడుసార్లు తిరస్కరించిన పేతురునే దేవుడు పిలుచుకొని, పెంతుకొస్తు దినమున మొట్ట మొదటి క్రైస్తవ బోధ ద్వారా మూడు వేలమందికి  రక్షణ అందిచాడు.

ప్రతీ దేవుని గొఱ్ఱెపిల్లకి దేవుడు నిరీక్షణను అనుగ్రహించాడు. కనుక ఏ ఒక్క పాపిని దేవుడు విడిచిపెట్టడు. అందరు అంతట మారు మనస్సును పొందుకొని దేవుని రాజ్యంలో స్థానము సంపాదించుకోవాలన్నదే దేవుని ఉద్ధేశ్యము. తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల పట్ల, తిరిగి మందలో చేరి, యజమాని చిత్త ప్రకారము జీవించాలన్నదే కాపరి యొక్క ప్రధానమైన

లక్ష్యము. ప్రతీ గొఱ్ఱెపిల్లి ప్రాముఖ్యమైనదే. దారి తప్పి తిరిగిన వారిని కూడా, దేవుడు ఎన్నటికి విడిచిపెట్టడు. ఎందుకంటే, తప్పిపోయిన వారిని తిరిగి మందలో చేర్చడమే దేవుని ఆశ. కనుక ఇదేవిధముగా నేడు మన తోటి వారి కొరకు పని చేద్దామా.

**పరిశీలన కొరకు**

- సంఘమునుండి తప్పిపోయి తిరుగుతున్న వారిని తిరిగి సంఘములోనికి చేర్చు కొనుటకు, విశ్వాసులు అవలంభించు మార్గాలు ఏమిటి?
- కాపరి, తప్పిపోయిన తన గొఱ్ఱెపిల్లను కనుగొన్నప్పుడు, కలిగే సంతోషమును, తన భావమను వ్రాయుము?
- గొఱ్ఱెపిల్లను రక్షించడంలోను లేదా జీవన విధానంలోను లేదా సిద్ధాంతములను రక్షించడం మధ్య వ్యతాసమును వ్రాయండి?
- గొఱ్ఱెపిల్లను కాపరి తన భుజముల మీద ఎక్కించుకొని మోయటం అనేది ఏమి సూచిస్తుంది? ఆ సమయంలో తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను ఎందుకు మోయాలి?

- తప్పిపోయిన వారిని తిరిగి సంఘములో చేర్చుకొనుటకు కావలసిన విషయాలు ఏమిటి?
- తప్పిపోయిన వారు తిరిగి సంఘములోనికి చేరాలనుకొనే వారిపట్ల, వారిని మీ సంఘము ఏ విధముగా చూస్తుంది.

ప్రార్థన కొరకు

- సత్యమునుండి తొలగి జీవిస్తున్నవారిని తిరిగి రక్షించుట కొరకు అంగలార్చే క్రీస్తు ప్రభువారికున్న హృదయాన్ని నీకు అనుగ్రహించమని దేవునిని వేడుకొనుము.
- దిగజారిపోయిన వారిని సంఘములోనికి తిరిగి చేర్చుట కొరకు మార్గాన్ని చూపమని దేవునిని ప్రార్థించుము.
- కష్టాలలో ఉన్న నీ తోటి సహోదరి సహోదరులకు సహాయాన్ని అనుగ్రహించమని ప్రార్థించు. వారికి దేవుని ప్రసన్నతను కనుపరచమని, వారిని దేవుని సంఘములో పాలిభాగస్తులుగా చేయమని ప్రార్థించుము.
- దిగజారిపోయి జీవిస్తున్న ఏ ఒక్క విశ్వాసి తిరిగి సంఘములోనికి చేరే విషయములో నీవు చేసిన ఏవిధమైన చిన్న తప్పును లేదా నీవు మాట్లాడిన కఠినమైన మాటలు లేదా

**6**

# నాతో కూడ సంతోషించుడి

క్రియలును క్షమించమని దేవుని ప్రార్థించుము.

"...తన స్నేహితులను, పొరుగువారిని పిలిచి *–మీరు నాతో కూడ సంతోషించుడి; తప్పి పోయిన నా గొఱ్ఱె దొరికినదని వారితో చెప్పును గదా...*" (లూకా 15:5, 6)

మందలో తిరిగి చేర్చే ప్రక్రియలో గొఱ్ఱెపిల్లను దానిని కనుగొనుట అనేది ఒక భాగము. తప్పిపోయి తిరుగుచున్న వారిని మందలో చేర్చేటప్పుడు, కొన్నిసార్లు మందలో ఉన్న కొన్ని గొఱ్ఱెలు అడ్డంకులుగా ఉంటాయి. దిగజారిని విశ్వాసులను తిరిగి సంఘములోనికి చేర్చుకొనే విషయంలో సంఘము అనిశ్చితతో వ్యవహరించుట వలన సంఘములోనికి తిరిగి వెళ్ళకుండా ఉండిపోయిన వారిని కొంతమందిని కలిసాను. ఇది ఇలా ఉండగా, కొంతమంది నమ్మకమైన, జ్ఞానము కలిగిన సంఘ కాపరులు, తప్పిపోయిన వారిని తిరిగి సంఘములోనికి చేర్చుకొనే విషయంలో, వారు చేయగలిగినంతమట్టుకు సంపూర్ణంగా ప్రయాసపడతారు.

కాపరి, తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను తీసుకొని తిరిగి వచ్చినప్పుడు జరిగిన సంఘటన గమనించండి. తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల దొరికినందుకు కాపరి తన స్నేహితులను, పొరుగువారిని పిలిచి మీరు కూడా సంతోషించండి అని చెప్పినట్లు 5,6 వచనాలలో చూడగలము. తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను మందలో కలపడం అంటే ఏమిటో తెలుసుకొనగోరితే, ఈ వచనము చాలా ప్రాముఖ్యమైనది.

ఇక్కడ మనము ఒక ప్రశ్న వేసుకోవాలి: అసలు కాపరి ఎందుకు తన స్నేహితులను, ఇరుగు పొరుగువారిని పిలిచాడు? ఇప్పుడు కొన్ని వాస్తవ సంగతులను పరిశీలన చేద్దాం.

**నాతో కూడ సంతోషించుడి**

"నాతో కూడా సంతోషించుడి" అనే మాటలనుండి మొదటి కారణం తెలుస్తుంది. ఇక్కడ కాపరి తప్పిపోయిన తన గొఱ్ఱెపిల్ల దొరినందుకు చాలా సంతోషపడి, మరియు తాను సంతోషం పట్టలేక పోయాడు. కనుక తన సంతోషాన్ని తన స్నేతులతోను, ఇరుగు పొరుగువారితో పంచు కోవాలనుకున్నాడు. తప్పిపోయిన తన గొఱ్ఱెపిల్ల తిరిగి దొరికినందుకు, తన స్నేహితుల తోను,

ఇరుగు పొరుగువారితోను సంతోషాన్ని పంచుకోవాలనుకున్నాడు. కనుక కాపరి తన సమయాన్ని, విలువను తప్పిపోయి తిరిగి దొరికిన ఈ గొఱ్ఱెపిల్ల మీదే పెట్టినట్టు మనకు ఈ వచనము బోధిస్తుంది.

సంఘము నుండి దిగజారి తిరుగుచున్న ఈ విశ్వాసిని గుర్తించుకోండి. అది అసత్య బోధలకు లోనయ్యి ఉండవచ్చును లేదా పాపములో పడిపోయి ఉండవచ్చును. ఈ రకమైన విశ్వాసి అన్నివేళల సంఘమునకు ఇబంధిగానే ఉంటాడు. ఇటువంటి విశ్వాసి అతి సులువుగా బయటికి పోతాడు. అయితే కాపరి హృదయము మట్టుకు ఈ విశ్వాసిపట్ల నలిగిపోతుంది. ఈ విశ్వాసి తిరిగి రావాలని కోరుకుంటాడు. అందుకే ఈ విశ్వాసి తిరిగి సంఘములోనికి చేరితే అత్యానంద భరితంతో నిండిపోతాడు. కనుక ఈ విశ్వాసి తిరిగి వచ్చినప్పుడు, అతనిపై నేరారూపణ లేదా తప్పు ఒప్పులు ఎంచే సమయం కాదు. కాని ఇటువంటి సమయంలో, చాలామంది సంఘము యొక్క ఆగ్రహమునకు గురి అవుతారు. ఆ సమయములో వారు, నిందారూపణ గావించ బడతారు, దూషించబడతారు, కఠినంగా

శిక్షించబడి, సంఘపువారితో గొనుగుడును ఎదుర్కొంటారు. గురి అవుతారు. కాని నిజమైన, నమ్మకమైన కాపరి యొక్క గుణం ఇలా ఉండదు. తాను కోల్పోయిన విశ్వాసి తిరిగి సంఘములోనికి చేరినందుకు, ఇతరులను పిలచి వారితో తాను సంతోషిస్తాడు.

తప్పిపోయిన వారు తిరిగి సంఘములోనికి వచ్చినప్పుడు సహజంగానే వారు దూషింపబడి ఇబందికి గురవుతారు. అలాగునే, సంఘములో ఉండే ఇతర "పరిశుద్ధ విశ్వాసుల" ముందు అసౌకర్యంగా ఉండి సంఘములో భాగంగా ఉండటానికి అనర్హంగా భావించుకుంటారు. లూకా 15:21లో తప్పిపోయిన కుమారుని విషయంలో కనబడుతుంది. తప్పిపోయిన కుమారుడు, తన తండ్రి ప్రేమతో అంగీకరించిన ఆహ్వానమును బట్టి, తను ఏ విధంగా స్పందిస్తాడో గమనించండి:

*"అప్పుడు ఆ కుమారుడు అతనితో–తండ్రీ, నేను పరలోకమునకు విరోధముగాను నీ యెదుటను పాపము చేసితిని; ఇకమీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యోగ్యుడను కాననెను."*

తాను అనర్హుడైనప్పటికి, తాను తిరిగి వచ్చి నందుకు, తండ్రి తన దాసులను పిలచి క్రొవ్విన దూడను వధించి సంతోషించాడు. తప్పిపోయిన కుమారుని విషయంలో తండ్రి చేసిన పనికి నీవు ఏవిధముగా స్పందిస్తావు? అది అతని ప్రేమా, ఆప్యాయతలకు భరోసా ఇవ్వగలదా? తండ్రి సంతోషమనే ఆ పండుగ తన కుమారుని పట్ల తనకున్న ప్రేమను నిరూపిస్తుంది. అతని తప్పిదము, తిరుగుబాటు తనము చాలా గోరమైనప్పటికిని, అతనిని తన తండ్రి ప్రేమ కాదనలేకపోయింది. అదేవిదముగా, కాపరి తప్పిపోయిన తన గొఱ్ఱెపిల్ల దొరికినప్పుడు, తనతో కూడ ఆనందించమని తన ఇరుగు పొరుగు వారిని ఎందుకు పిలిచాడు, ఎందుకనగా తన మందలో ఉన్న వాటికి ఏవిధమైన ఆవకాశాలున్నాయో, అలాగునే తప్పిపోయి తిరిగి వచ్చిన ఈ గొఱ్ఱెపిల్లకు కూడా అవే ఆవకాశా లున్నాయని చూపించటానికే కాపరి ఈ విధముగా చేసాడు.

మనము దేవునిపై తిరుగుబడి పాపములోనికి ఎంత సులువుగా పడిపోతాము, అయినప్పటికి దేవుడు ఇంకును మనపై ప్రేమను కనుపరుస్తాడు.

కనుక ఈ వాఖ్య భాగము మనకున్న సందేహములన్నిటిని తొలగిస్తుంది. తప్పిపోయిన వారు తిరిగి సంఘములోనికి చేరితే, పరలోక మందు గొప్ప సంతోషం కలుగుతుంది. నీ చుట్టూ ఉన్నవారు నిన్ను చూసి, ఖండించిన, నేరారూపుణ చేసిన, వివర్శించిన, మన ప్రభువు మాత్రం నిన్నుబట్టి సంతోషిస్తాడు. విశ్వాసము లోనికి నీవు తిరిగి వచ్చినందుకు పరలోకమందు ఆయన నిన్నుబట్టి ఆనందిస్తాడు. నిన్ను తిరిగి చేర్చుకొనుటకు ఆయన చేతులు చాచి ఉంచాడు. సంతోషముతో ఆయన నిన్ను హత్తుకొనును. కనుక ఈ విధమైన స్థితి కొరకై భరోసా పొందుకొనుము. ఇదేవిధముగా, మనము కూడ, దిగజారిన వారిని తిరిగి చేర్చుకొనుటలో ఇదేపద్దతిని పాటించాలి. దేవుని మనసు ఎప్పుడు మన తప్పులను క్షమించి, వాటిని ఎన్నటికి మనసులో ఉంచుకొనదు. కీర్తనలు 103:11-12 యొక్క స్పష్టమైన బోధ.

*"భూమికంటె ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో ఆయనయందు భయభక్తులు గలవారి యెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూరపరచి యున్నాడు."*

## తప్పిపోయిన నా గొఱ్ఱెపిల్లను కనుగొన్నాను

తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల తిరిగి వచ్చినందుకు ఇరుగు, పొరుగును పిలచి సంతోషించటానికి మరొక సాధ్యమైన కారణముంది. అది "తప్పిపోయిన నా గొఱ్ఱెపిల్లను నేను కనుగొన్నాను" అనే ఈ మాటలలో కనబడుతుంది. కాపరి ఈ వాఖ్యములో చాలా స్పష్టంగా రెండు విషయాలను చెప్పాడు. మొదటిగా, తప్పిపోయిన గొఱ్ఱెపిల్ల దొరికిందని, రెండవదిగా ఆ గొఱ్ఱెపిల్ల తన సొంతమైనది అనే విషయాలను చెప్పాడు.

ఈ రెండు కారణాలకు ఈ బహిరంగ ప్రకటణ చాలా ప్రాముఖ్యమైనది. ఇది ధృవీకరణకు, అంగీకారమునకు, క్షమాపణకు ఒక అధికారిక ప్రకటణ. మన సంఘములో ఉన్న ప్రతీ సభ్యుని జీవితములో ఉన్న భహిరంగ ధృవీకరణ యొక్క ప్రాముఖ్యతను మనము తక్కువ అంచనా వేయకూడదు. నాకు గుర్తున్న సంఘటన–ఒకసారి నేను ఒక సంఘములో బోధిస్తుండగా, నేను చెప్పే మాటలు నచ్చని ఒక వ్యక్తి నన్ను ఆ సంఘములో మరళ బోధించకుండా ఉండటానికి నేను చేయవలసినదంతా చేస్తానని గట్టిగా కేకలు వేస్తు చర్చి తలుపులు గట్టిగా బాదుకుంటూ బయటికి

పోయాడు. అయితే ఆ సంఘ పెద్దలు దీనిని విని వారందరు సమావేసమయ్యారు. ఫలితంగా, వారు నా పరిచర్యకు, నేను ఆ సంఘములో బోధించిన నా బోధనను సమర్థిస్తూ నాకొక ధృవీకరణ లేఖను అందజేసారు. అందువలన, ఈ లేఖవలన, ఆ సంఘముతో నాకు ఉన్న అనుబంధమును బట్టి నాకు ఒక అద్భుతమైన ప్రోత్సాహము, బరోస వచ్చింది. ఒకవేళ, ఆ సంఘముతో సరియైన అనుబంధం కలిగి లేకపోతే, ఆ సంఘముతో నేను సరియైన రీతిలో పరిచర్య చేయలేక పోయేవాడిని. దీనిని బట్టి మనము గ్రహించ వలసినది, నమ్మకమైన, జ్ఞానము కలిగిన కాపరి ఎప్పుడు కూడా, తప్పిపోయిన తిరిగి వచ్చిన ఏ విశ్వాసినైన కూడా ప్రేమతో చేర్చుకొని, వానికివ్వవలసిన గౌరవాన్ని వానికి కలుగ చేస్తాడు.

ఆ సంఘ కాపరి ఈ విధమైన ప్రకటన చేయ టానికి రెండవ కారణం కూడా ఉంది. ఈ విధమైన ప్రకటనను జారిచేయటం తప్పిపోయిన గొఱ్ఱెపిల్లకే కాదు, మందలో ఉన్న మిగిలిన గొఱ్ఱెలకు కూడా వర్తిస్తుంది. కనుక సంఘము ఎప్పుడునూ, దిగజారిపోయిన వారు తిరిగి

సంఘములోనికి చేరుట చాలా ప్రాముఖ్యమని తెలుసుకోవాలి. సంఘములో పరిష్కరించబడని విషయాలను సంఘ సభ్యులు తెలుసుకోనేంత వరకు కూడా, దిగజారిపోయిన వారు తిరిగి సంఘములోనికి చేరుట అసాధ్యము. దిగజారి పోయిన వారు తిరిగి సంఘములోనికి "చేరారని" భహిరంగముగా ప్రకటించి, మిగత సభ్యులతో పాటు ఇవ్వవలసిన ప్రాధ్యనతను వారికివ్వకుండా సంఘ కాపరి మౌనముగా ఉన్నట్లుయితే, మిగత సంఘ సభ్యులు వారిపై అసత్యాలను ప్రచారం చేసి, వారిపై లేనిపోని మాటలను ప్రచారం చేస్తారు. కనుక, తప్పి పోయిన వారు తిరిగి సంఘము లోనికి చేరినప్పుడు, సంఘకాపరి వారికి ఇవ్వలసిన ప్రాధాన్య తను ఇచ్చి, అంతటితో ముగించాలి. ఇలా చేస్తే సహవాసము మరింతగా అభివృద్ధి చెందుతుంది.

తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను తిరిగి మందలోనికి చేర్చుటము కాపరికి చాలా వ్యయముతో కూడుకున్నదే కాదు, దానిని తిరిగి మందలోనికి చేర్చుటం మనేది అంత సులభమేమి కాదు. దిగజారిన వారిని చేర్చుకొనటానికి సంఘము అన్ని వేళల ఒప్పుకోదు. కనుక వారిని తిరిగి

సంఘములోనికి చేర్చుటలో సంఘ కాపరి మాత్రమే ప్రయత్నం చేయాలి. క్షమించడమనేది అన్ని వేళల అంత సులభమైన ప్రక్రియ కాదు. ఎందుకంటే వారిపై నమ్మకం కలగాలి కాబట్టి. మాటలలో చెప్పేకన్న, సంఘములోనికి తిరిగి వచ్చే వారి కొరకు సంఘములో ప్రకటించాలి. నమ్మకమైన, జ్ఞానము కలిగిన కాపరి వారు మరళ సంఘములోనికి చేరులాగున, వారికొరకు క్షమాపణ మరియు అంగీకరించే పరిస్థితిని సంఘములో కల్గిస్తాడు. ముఖ్యముగా దీనిని సంఘములో వారిని క్షమించటానికి సిద్ధంగా లేని వారి మధ్య ఈ విధమైన వాతావరణాన్ని కల్గించాలి. కాపరి తన సంఘాన్ని ఒక పరిపూర్ణమైన సంఘముగా మార్చుట నిమిత్తం, ఒకరిపై ఒకరు హానికరమైన బాధించే మాటలు మాట్లాడుకోకుండా కాపరి తాను చేయగలిగిన ప్రయత్నం తను చేయాలి. దిగజారిన వారిని తిరిగి సంఘములోనికి చేర్చుకోవటమంటే, వారిని సంఘములోనికి చేర్చుకొనే విధముగా సంఘస్తులను కాపరి సిద్ధపరచాలి. జ్ఞానము కల్గిన కాపరి, సంఘ సభ్యులు, సంఘములోనికి తిరిగి వచ్చేవారిని అంగీకరించటానికి చేయగలిగినదంతా చేయాలి.

## పరిశీలన కొరకు

- సంఘములోనికి తిరిగి చేరవలసి ఉన్న వారిపట్ల సంఘస్తులు మరియు సంఘ కాపరి యొక్క వైఖరిని వ్రాయండి.
- దిగజారిన వారికి మన ప్రేమ, అప్యాయతలు ఎందుకు అంత ప్రాముఖ్యమైనవి? ధృవీకరణ మరియు క్రమశిక్షణ మధ్య ఉన్న తేడాను మనము ఏవిధముగా కనుగొనగలము?
- దిగజారిన వారిని చేర్చుకొనుటలో సంఘ కాపరి సంఘస్తులను సిద్ధపరచటానికి కావలసిన బాధ్యలు ఏమిటి? ఈ సందర్భంలో కాపరికి కలిగే ఇబందులేమిటి?

## ప్రార్ధన కొరకు

- సంఘలోనికి తిరిగి చేరాలనుకొనే దిగజారి పోయిన విశ్వాసిని చేర్చుకొనటానికి నీలో ఉన్న నేరారూపణ మనస్థత్వం, అంగీకరించ లేని గుణమును తీసివేయమని ప్రభును వేడుకొనుము.
- దిగజారిపోయి సంచరిస్తున్న విశ్వాసులపట్ల నీకు దయ, ప్రేమ ప్రభువు అనుగ్రహించు లాగును ప్రార్థించుము.
- మీ సంఘము మరిన్ని దిగజారిన ఆత్మలను తిరిగి చేర్చుకొను నిమిత్తము ప్రార్థించుము.
- తప్పిపోయిన వారి నిమిత్తము, నీవు వ్యక్తి గతముగా చేయవలసిన బాధ్యతలు ప్రభువు నీకు తెలియజేయు లాగున ప్రార్థించుము.

# 7

# పరలోకమందు సంతోషించుము

*“అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును.”* (లూకా 15:7)

పశ్చాతాపము అక్కరలేని నీతిమంతులు కంటే పాపియైన ఒకడు పశ్చాప్తుడైతే పరలోకమందు మరింత సంతోషం కలుగుతుందని యేసుప్రభు వారు 7వ వచనములో ఈ ఉపమానాన్ని ముగిస్తారు. ఇక్కడ మన ప్రభువు బోధించేదాన్ని గ్రహించటానికి, ఆయన ప్రజలను గూర్చి ఆయన అనుకొనే దాన్ని మొదట మనము చూడాలి. జెఫన్యా 3:17 లో దేవునికి మరియు ఆయన ప్రజలకు మధ్య ఉన్న సహవాశాన్ని గూర్చి ప్రవక్త చెప్పిన మాటలు మొదట మనము గమనించాలి.

*“నీ దేవుడైన యెహోవా నీ మధ్య ఉన్నాడు; ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును రక్షించును,*

ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును రక్షించును, ఆయన బహు ఆనందముతో నీయందు సంతోషించును, నీయందు తనకున్న ప్రేమను బట్టి శాంతము వహించి నీయందలి సంతోషము చేత ఆయన హర్షించును."

దేవుడు ప్రజల పట్ల తనకున్న అనుబంధాన్ని తన ప్రవక్త ద్వారా ఇక్కడ చాలా విషయాలను ప్రస్తావించాడు. ఆయన వారి రక్షకుడని గమనించాలి. వారు అపదలో ఉన్నప్పుడు ఆయన వారిని చేరి రక్షించాడు. ఆయన ఉత్సాహ గానముతో వారియందు సంతోషిస్తున్నాడు, ప్రేమిస్తున్నాడు, ఉల్లాసపడుచున్నాడు. ఆయన ప్రజలు దేవుని హృదయానికి గొప్ప సంతోషాన్ని కలుగజేస్తారు. వారు పరిశుద్ధత విషయంలో ఆయన దూరముగా ఉన్నప్పటికి, ఇప్పటికీ వారు తన మనసును ఉత్సాహగానముతో నింపు చున్నారు.

యెషయా గ్రంథములో ప్రభువైన దేవుడు తన పిల్లల పట్ల ఆయనకున్న అనుబంధాన్ని, ఒక కన్న తల్లి, అలాగునే తన చంటిబిడ్డ లా పోల్చి చూపిస్తున్నాడు. యెషయా 49:15-16 లో చదువగలము.

"స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరుచునా? వారైన మరుచుదురు గాని నేను నిన్ను మరువను. చూడుము నా యరచేతుల మీదనే నిన్ను చెక్కి యున్నాను నీ ప్రాకారములు నిత్యము నా యెదుట నున్నవి."

తల్లి తన చంటిబిడ్డకు పాలు ఇవ్వటం మర్చిపోవచ్చునేమో గాని మన తండ్రి మాత్రం తన పిల్లలమైన మనల్ని మరువడు. ఇక్కడ చూపించబడిన రూపము చాలా సున్నితమైనది మరియు చాలా దయగలది. కుటుంబంలో పుట్టిన చంటి బిడ్డను బట్టి తల్లి, దండ్రులకు అత్యా నందము ఉటుందని మనలో ఎవరికి తెలియదు? అలాగునే దేవుడు తన అరచేతిలో తన ప్రజలను కూడా తన చేతులతో చెక్కుకున్నాడనే విషయాన్ని గమనించాలి. మరోమాటలో చెప్పాలంటే, మన పేర్లు ఆయన ముందే ఉన్నాయి. ఆయన ఎన్నడు మనలను మరువడు.

అదేవిదముగా దేవుడు తన బిడ్డలతో, తన సహవాసమును పెండ్లి కుమారుని యొక్క పెండ్లి కుమార్తెగా యెషయా 62:5 లో అభివర్ణించాడు.

*“యౌవనుడు కన్యకను వరించి పెండ్లి చేసికొనునట్లు నీ కుమారులు నిన్ను వరించి పెండ్లి చేసికొనెదరు. పెండ్లి కుమారుడు పెండ్లి కూతురిని చూచి సంతోషించునట్లు నీ దేవుడు నిన్ను గూర్చి సంతోషించును”*

సున్నితమైన సాన్నిహిత్యము, ఆనందము మరళ కనిపిస్తుంది. దేవునికి తన ప్రజల పట్ల ఉన్న అపారమైన ప్రేమ ఎన్నటికి మారదు. ఎందుకంటే అది శాస్వతమైన ప్రేమ కాబట్టి. యిర్మీయా 31:3 లో యిర్మీయా ప్రవక్త దీనిపై ఈవిధముగా స్పంధించాడు.

*“చాలకాలము క్రిందట యెహోవా నాకు ప్రత్యక్షమై యిట్లనెను –శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీ యెడల కృప చూపుచున్నాను.”*

తన ప్రజల పట్ల దేవునికున్న ప్రేమ, వారు మంచిగాను లేదా దేవుని ప్రమాణాలకు అనుగుణంగాను జీవిచుటపైన ఆధారపడి ఉండదు. మనము మంచిగా జీవించినా, చెడుగా జీవించినా ఆయన మనలను ప్రేమిస్తూనే ఉంటాడు. మనము ఇంకను చెడు జీవితము

జీవిస్తున్నప్పటికిని, క్రీస్తు ప్రభువారు మనపట్ల తన అపారమైన ప్రేమను వెల్లడి పరుస్తున్నట్లు ఇదే విషయాన్ని పౌలు రోమా 5:7-8 లో బోధిస్తున్నాడు.

*‘‘నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివాని కొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను”*

యేసు ప్రభువారే ఈవిధముగా బోధించారు. “తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువానికంటే ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు.” (యోహాను 15:13). దేవునికి విరోధముగా మనము పాపము చేసినప్పటికిని, యేసుప్రభు వారు మనకొరకు తన్ను తాను తగ్గించుకొని ఎంతగానో ప్రేమించారు.

యేసు ప్రభువారు యోహాను 14:1-3లో తన శిష్యులతో ఈ విధముగా మాట్లాడుతూ:

*“మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవునియందు విశ్వాసముంచుచున్నారు నా*

యందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచు నాన్నను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును."

యేసు ప్రభువారు ఈవిధముగా మనలను ప్రేమించడం అనేది మనము ఆయనతో శాశ్వత కాలము జీవించాలని ఆయన కోరుకుంటున్నాడు. అయితే నేడు మనతో అనేకమంది ఉంటారు. కాని వారిలో కొంతమందితో మాత్రమే మనము శాశ్వత కాలము జీవించాలనుకుంటాము. అయితే యేసు ప్రభువు వారు మాత్రము తన బిడ్డలమైన మనలను తన సన్నిధిలో శాశ్వత కాలము ఉండాలని కోరుకుంటున్నాడు. మనపట్ల ఆయన ఎన్నటికి అలసిపోడు. ఆయన ప్రేమాప్యాయతలు ఎన్నటికి వాడిపోవు.

తన ప్రజలపట్ల దేవునికున్న ఈ ప్రేమ మనకు ఏమి భోదిస్తుంది? తల్లి తన చంటి బిడ్డపట్ల చూపించు ప్రేమ కంటే ఆయన మన పట్ల అపారమైన ప్రేమను కనుపరచి మనలో ఆయన

జీవిస్తాడు. పెండ్లి కుమారుడు తన పెళ్లి కుమార్తె మీద చూపించు ప్రేమ కన్నా తన బిడ్డలమైన మన మీది తన ప్రేమను మరి ఎక్కువగా కనుపరుస్తాడు. కనుక ఆయన తన్ను తాను తగ్గించుకొని సంతోషముగా మన కొరకు వచ్చి ప్రాణము పెట్టి తన ప్రేమను చూపించాడు. మనకు ఆయనకు మధ్య ఉన్న సహవాసానికి ఏవిధమైన అడ్డంకి లేకుండా, శాస్వతమైన ప్రేమను మనపై చూపించాలనుకుంటున్నాడు. అందుకే ఇంటువంటి శాస్వతమైన, లోతైన ప్రేమ మరెక్కడ దొరకదు.

దేవునికి తన ప్రజలపట్ల తనకున్న ప్రేమ అపారమైన, శక్తివంతమైన ప్రేమ. లూకా 15:7లో యేసు ప్రభువారు ఏమి బోధించారో చూద్దాం: *"అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటే మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును"* ఈ వాఖ్య భాగమును కొన్ని నిమిషాలు పరిశీలన చేద్దాం. నీపట్ల దేవుడు కనుపరచు ప్రేమను, సాన్నిహిత్యాన్ని గమనించి, ఈ ఉపమానమలో చెప్పబడిన తొంబది తొమ్మిది

మంది నీతిమంతుల విషయమును కూడా గమనించి, మనపట్ల దేవునికున్న ప్రేమ ఎంత గొప్పదో? సరిచూడండి. ఇప్పుడు, దేవుడు ఈ తొంబది తొమ్మిది మంది మీద చూపించే ప్రేమనంతటిని తప్పిపోయిన ఒక్క గొఱ్ఱెపిల్ల మీద మాత్రమే చూపిస్తే, ఎంత బాగుంటుందో ఊహించండి? సరిగ్గ ఇదే విషయాన్ని ఈ వాఖ్య భాగములో యేసు ప్రభువారు చెబుచున్నారు. నీతిగా జీవించని వారిని దేవుడు ప్రేమిస్తాడని దీని భావం కాదు కాని తప్పిపోయి తిరుచున్న వారిని వెదకి రక్షించాలన్నది ఆయన ప్రగాఢమైన ప్రేమయై యున్నది. అయితే మనకు కూడా ఇది ఏవిధముగా వర్తిస్తుంది?

తప్పిపోయి తిరుగుచున్న గొఱ్ఱెపిల్లను వెదకి మందలో కలిపినప్పుడు కలుగు సంతోషము కన్నా, దేవునికి మరేది ఎక్కువ కాదు. పశ్చాతాపము అక్కరలేని తొంబది తొమ్మిది మంది కొరకు సేవ చేయటానికి విపరీతమైన సమయాన్ని వృధా చేస్తుంటాము. అయితే వీరిపట్ల, వీరి పరిపక్వత విషయంలోను దేవుని హృదయము ఖచ్చితంగానే ఉంది, కాని దారి తప్పి తిరుచున్న వారిపట్ల దేవుని హృదయము మరింతగా

తపిస్తుంది. కనుక, మనము దేవుని హృదయానుసారమైన పరిచర్యను చేయాలనుకున్నట్లయితే, విశ్వాసము నుండి దిగజారిపోయి మన చుట్టూ జీవిస్తున్నవారి మధ్య పరిచర్యను చేయాటానికి మీ కళ్ళు తెరవండి. వారి వేధనను ఆయన విన్నాడు. ఎక్కడో కొండల మాటున విడువబడి, మరువబడి జీవిస్తున్నవారి పట్ల ఆయన హృదయము తపిస్తుంది. అయినప్పటికి, కాపరులు ఈ ఆర్తనాథములు వినకుండా తాము పెడచెవిని పెడుతుంటే దేవుడు మరింతగా వేధన చెందుచున్నాడు.

మత్తయి 25:40 లో యేసు ప్రభువారు బోధించిన మాటలు వినండి:

*"... –మిక్కిలి అల్పులైన యి నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును."*

యేసు ప్రభువునకు తన బిడ్డల పట్ల చాలా సన్నిహిత సంబంధం ఉంది, కనుక తన బిడ్డల పట్ల చెడుగా మాట్లాడిన, వారికి వ్యతిరేకముగా అన్యాయముగా ప్రవర్తించిన, ఆయన దానిని

చాలా వ్యక్తిగతంగా తీసుకుంటాడు. తన బిడ్డలు బాధ పడితే, ఆయన కూడా బాధపడతాడు. దేవుని పిల్లలను అణచివేసి బాధిస్తే సంబవించు వారికి కొన్ని కఠినమైన హెచ్చరికలును దేవుని వాఖ్యములో తెలియజేసాడు. దీనిని నిర్గమకాండము 22:22-24 లో దేవుడు చెప్పిన మాటలను గమనించండి:

*"విధవరాలినైనను దిక్కులేని పిల్లలనైనను బాధపెట్టకూటదు. వారు నీచేత ఏ విధముగా నైనను బాధనొంది నాకు మొఱపెట్టిన యెడల నేను నిశ్చయముగా వారి మొఱను విందును. నా కోపాన్ని రవులుకొని మిమ్మును కత్తిచేత చంపించెదను, మీ భార్యలు విధవరాండ్రగుదురు, మీ పిల్లలు దిక్కులేని వారగుదురు."*

విధవరాలినైనను దిక్కులేని పిల్లలనైనను బాధ పెడితే, కత్తితో చంపబడతారు. దేవుడు తన బిడ్డల మొఱ్ఱను విని త్వరగా న్యాయం చేస్తాడు.

కొత్త నిబంధనలో కూడా ఇటువంటి హెచ్చరికే వ్రాయబడింది. మార్కు 9:42 లో యేసు ప్రభు వారు చెప్పిన మాటలను పరిశీలించండి.

*"నాయందు విశ్వాసముంచు ఈ చిన్నవారిలో*

నొకని అభ్యంతరపరచు వాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటి రాయి కట్టబడి సముద్రములో పడవేయబడుట వానికి మేలు"

యెహెజ్కేలు కాలములో దేవుని ప్రజలను పట్టించుకోని కాపరులను యెహెజ్కేలు 34:7-10 లో ఈ విధముగా హచ్చరిస్తున్నాడు:

"కాబట్టి కాపరులారా, యెహోవా మాట ఆలకించుడి। -కాపరులు లేకుండ నా గొఱ్ఱెలు దోపుడు సొమ్మయి సకలమైన అడవి మృగములకు ఆహారమాయెను; కాపరులు నా గొఱ్ఱెలను విచారింపరు, తమ కడుపు మాత్రమే నింపుకొందురు గాని గొఱ్ఱెలను మేపరు; ఇదే ప్రభువైన యెహోవా వాక్కు। కాబట్టి కాపరులారా యెహోవా మాట ఆలకించుడి. । -ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా-నా జీవముతోడు నేను ఆ కాపరులకు విరోధినైతిని, నా గొఱ్ఱెలను గూర్చి వారియొద్ద విచారించెదను, వారు గొఱ్ఱెలు మేపుట మాన్పించెదను, ఇకను కాపరులు తమ కడుపు నింపుకొన జాలక యుందురు; నా గొఱ్ఱెలు వారికి తిండి కాకుండ వారి నోటనుండి వాటిని తప్పించెదను, ఇదే ప్రభువైన యెహోవా వాక్కు."

తప్పిపోయిన వారిని కాపాడటానికి దేవుడు సిద్ధముగా ఉన్నాడు. వారి వేధనలను నిర్లక్ష్యం చేసి, పట్టించుకోని వారిని శిక్షించుటకు సిద్ధముగా ఉన్నాడు. నీ చుట్టూ ఉన్న తప్పిపోయిన వారిపట్ల, వారి వేదనలను పట్టించుకొనే దేవుని హృదయ భారాన్ని కలిగి ఉన్నావా? వారిని వెదకి రక్షించి దేవుని ప్రేమను, కరుణను వారికి ప్రచురము చేస్తావా?

ఒకవేళ, నీవు తప్పిపోయిన వారి గుంపులో నీవు ఉంటే, నీ ఒంటరి తనమును, నీ వేదనను యేసు ప్రభువారు చూస్తున్నారని గ్రహించుము. ఆయన నీ గందరగోళమును చూస్తున్నాడు. ఆయన యొద్దకు తిరిగి వచ్చుటకు నీవు సిద్ధముగా లేనప్పటికి, ఆయన మాత్రము నిన్ను విడునాడడు నీతో సహవాసము చేయుటకు ఆయన ఎదురు చూస్తున్నాడు. ఆయన దీర్ఘ శాంతముతో నీ కొరకు ఎదురు చూస్తున్నాడు. ఆయన నిన్ను విడనాడడు. హోషెయ 2:5–7 లో ఉన్న తిరుగుబాటు చేయు ప్రజలతో మాట్లాడిన దేవుని మాటలను పరిశీలన చేయండి. ఇశ్రాయేలీయులను, భార్యగా దేవుడు అభివర్ణించాడు:

“అది–నాకు అన్నపానములను గొఱ్ఱె బొచ్చును

జనుపనారయు తైలమును మద్యమును ఇచ్చిన నా విటకాండ్రను నేను వెంటాడుదు ననుకొను చున్నది. ౹ ముండ్ల కంచె దాని మార్గములకు అడ్డము వేయుదును; దాని మార్గములు దానికి కనబడకుండ గోడ కట్టుదును. అది తన విటకాండ్రను వెంటాడి వారిని ఎదుర్కొనలేక పోవును; ఎంత వెదకినను వారు దానికి కనబడక యుందురు. అప్పుడు అది–ఇప్పటి కంటె పూర్వమే నా స్థితి బాగుగ నుండెను గనుక నేను తిరిగి నా మొదటి పెనిమిటి యొద్దకు వెళ్లుదు ననుకొనెను"

ఇశ్రాయేలీయులు అన్యులతో జీవించాలను కున్నారు కాని దేవుడి వారిని వెళ్ళనివ్వా లనుకోలేదు. దేవుడు దానికి హోషేయా 2:6 లో ఈ విధముగా చెబుచున్నాడు –"ముండ్ల కంచె దాని మార్గములకు అడ్డము వేయుదును; దాని మార్గములు దానికి కనబడకుండ గోడ కట్టుదును" దేవుని ప్రజలు ఆయన మీద తీవ్రముగా తిరుగుబడినప్పటికి , దేవుడు వారిని విడిచి పెట్టాలనుకోలేదు. అది తిరిగి ఆయన యొద్దకు వచ్చేంత వరకు, ఆయన దానిని వెంబడిస్తూనే ఉంటాడు.

నేడు "తప్పిపోయిన గొర్రెపిల్లగా" ఉంటే, నీవు

ఆయన యొద్దకు తిరిగి వస్తే, నీ పాపములన్నిటిని ఆయన తుడిచి వేస్తాడు. ఆయన నిన్ను వెబడిస్తూనే ఉంటాడు. కనుక ఆయన ప్రేమకు కట్టుబడి ఉండుము. ఆయన నిన్ను రక్షించుటకు వీలుగా నీ హృదయాన్ని తెరువుము.

ఈ సంక్షిప్త అధ్యయనము పట్ల నా మనవి రెండు రకాలుగా ఉంది. మొదటిది, విశ్వాసమునుండి దిగజారి తప్పిపోయి తిరుగుచున్న వారిపట్ల దేవుని హృదయంలో ఉన్న దేవుని ప్రేమ. నీవు తప్పిపోయిన గొఱ్ఱపిల్లవైతే, దేవుని ప్రేమను పొందుకొని సేద తీరు. నీవు తొంబది తొమ్మిది మంది గుంపులో ఉన్నట్లయితే, దేవుని హృదయాభిలాషను గ్రహించి బాధింపబడుచున్న వారికొరకు పరిచర్య ప్రారంభిచుము.

రెండవది, మనచుట్టూ నశించిపోయి తప్పిపోయి, దిగజారిపోయి తిరుగుచు జీవిస్తున్న వారికి నీవు సహాయ, సహకారములను అంధించటానికి ఈ అధ్యయనము నీ కళ్ళు తెరిపిస్తుందని నమ్ముచున్నాను. తప్పిపోయిన వారి మధ్య పరిచర్య యొక్క ప్రాముఖ్యతను ఈ పుస్తకమును చదివే ప్రతీ ఒక్కరికి ఈ అధ్యయనము ఒక దిక్సూచిగా ఉండాలని దేవునిని వేడుకుంటున్నాను.

బాధించబడి ఒంటరిగా తిరుగుచున్న వారికి కందరికి ఈ పుస్తకము చేరి దేవుని ప్రేమను, దయను దేవుడు అనుగ్రహించును గాక.

## పరిశీలన కొరకు

- దేవుడు తన బిడ్డలను ఏవిధముగా ప్రేమిస్తాడని బైబిలు గ్రంథము బోధిస్తున్నది?
- తప్పిపోయిన గొఱ్ఱెపిల్లపట్ల దేవునికున్న ప్రేమ ఏమిటి?
- మన సంఘములో తప్పిపోయిన వారు ఎవరు? వారికొరకు ఏవిధమైన పరిచర్యను చేయాలి?
- అల్పులైన దేవుని ప్రజల గురించి మత్తయి 25:40 లో మనము ఏమి గమనించాము. ఏవిధమైన కారణము చేతనైనా తప్పిపోయి తిరుగుచున్న వారి యొక్క ప్రాముఖ్యతను గురించి, మన వైఖరి ఏమి చెబుతుంది?

## ప్రార్థన కొరకు

- తప్పిపోయి తిరుగుచున్న వారి పట్ల నీవు దయచూపించటం లోపించిన యెడల, క్షమించమని దేవునిని వేడుకొనుము.
- కాపరి లేకుండా ఎవరైన తప్పిపోయి జీవిస్తున్న వారికొరకు ఒక్క క్షణం ప్రార్థించండి.

- నశించుపోవుచున్న వారి కొరకైన భారమును అనుగ్రహించమని దేవునిని ప్రార్థించుము. వారి వేధనను వినటానికి నీ నేత్రములను తెరువమని దేవునిని వెడుకొనుము.
- మనము మార్గమును తప్పి, ఆయన చిత్తానుసారముగా జీవించకపోయినప్పటికి, ఆయన మనలను దీర్ఘ శాంతముతో ప్రేమిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు చెల్లిద్దాం.

# నా త్రోవకు వెలుగు
# పుస్తక పంపిణి

నా త్రోవకు వెలుగు పుస్తక పంపిణి అనేది ఆసియా, లాటిన్ అమెరికా మరియు ఆఫ్రికాలోని అవసరంలో ఉన్న సువార్త పనివారికి చేరే పుస్తక రచన మరియు పంపిణి పరిచర్య. అభివృద్ధి చెందుతున్న దేశాలలో చాలామంది సువార్త పనివారికి బైబిల్ శిక్షణ పొందుటకు లేదా వారి పరచర్యలకొరకు మరియు వారి వ్యక్తిగత ప్రోత్సాహానికి విక్రయించటానికి అవసరమగు బైబిలు అధ్యయన వనరులు లేవు. ఎఫ్. వెనె. మాక్ లియోడ్ ప్రపంచ వ్యాప్తంగా సువార్త పనివారికి, అవసరతలో ఉన్న సేవకులకు, ఉచితంగా పంచుటకు గాని, ధరకు అమ్ముటను అనే గురిని కలిగి, యాక్షన్ ఇంటర్నేషనల్ పరిచర్యలతో పని చేస్తూ పుస్తకములను రచించు చున్నారు.

నేటికి ఈయన రచించిన పుస్తకములు అరువది పైన దేశాలలో విశ్వాసుల ప్రోత్సాహములోను, సువార్త పనిలోను, బైబిలు పాఠశాలలోను, సంఘములలోను ఉపయోగించబడుతున్నాయి.

ఈ శ్రేణిలోని పుస్తకాలు ఇప్పుడు అనేక భాషలలోకి అనువదించబడ్డాయి. వీలైనంత ఎక్కువ మంది విశ్వాసులకు వాటిని అందుబాటులో ఉంచడమే మా లక్ష్యం.

ఎల్‌టిఎంపి యొక్క పరిచర్య విశ్వాస మూలమైన పరిచర్యగా కొనసాగుతూ, పుస్తకాలను పంపిణీ చేయడానికి అవసరమైన వనరుల కోసం మేము ప్రభునందు విశ్వసిస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా విశ్వాసులను ప్రోత్సహించడం మరియు బలోపేతం చేయడమే మా లక్ష్యం. ఈ పుస్తకాల అనువాదం మరియు మరింత పంపిణీ కొరకు ప్రభువు ద్వారములు తెరవాలని మీరు ప్రార్థిస్తారా? నా త్రోవకు వెలుగు పుస్తక పంపిణి గురించి మరింత సమాచారం కొరకు www.lighttomypath.ca వద్ద మా వెబ్‌సైట్‌ను సందర్శించండి.